Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

315412

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, TUESDAY, 7-7-42 * No. 97

ఈజిప్టులో అక్షసేనల గమనం మందగించింది

బ్రిటిష్‌వారి విమానబలాధిక్యత ప్రతిష్ఠితమైంది

అక్షసైన్యానికి వెనుక శత్రువు ఆకాశమార్గమున దిగునా?

అలామీన్ ప్రాంతంలోని ముఖ్యస్థలము బ్రిటిషువారి స్వాధీనమైనది

బ్రిటిషుసేనను భేదింపజాలనట్లు జర్మను లొప్పుకొనుట

అమెరికనులు ఈజిప్టు యుద్ధములో పాల్గొనుచున్నారు.

ఈజిప్టులో అలామీన్ ప్రాంతమున, అలామీనుకు దక్షిణముననున్న ఒక ముఖ్యమైనస్థలము బ్రిటిషువారి వశమైనట్లు బ్రిటిషుప్రకటన తెలుపుచున్నది.

అలామీనునుండి కోస్తామీదుగా, ఎల్‌డాబావంకకు గొప్ప ఫిరంగుల రక్షణగల బ్రిటిషు సైనికదళములు ముందుకు నడచుచున్నవని రాయిటరు విలేఖరి వ్రాసెను.

అమెరికనులు నడుపుచున్న అమెరికను టాంకులు యుద్ధములో పాల్గొనుచున్నట్లు అమెరికా సంయుక్తరాష్ట్ర యుద్ధశాఖవారు ప్రకటన చేసిరి.

కెయిరో, జూలై 7:—

రాయిటరు ప్రత్యేక విలేఖరి పంపిన వృత్తాంతమువల్ల ఈ క్రిందిసంగతులు తెలియుచున్నవి:—

"అలమీనుకు నైరృతిదిక్కున జర్మను బలము కేంద్రీకరింపబడియున్నది. అలమీను నుండి కోస్తామీదుగా పడమరగా ఎల్‌డాబావంకకు బలమైన బ్రిటిషుపక్ష సైనికదళములు బయలుదేరినవి. అలమీనుకు నైరృతిగా కేంద్రీకరింపబడిన జర్మను సేనలను ఈవిధముగా దాటి ముందుకుపోయెను. ఈసైనికదళములకు సహాయముగా బ్రిటిషు టాంకులింకను బయలుదేరలేదు. అలమీనుకు నైరృతిగానున్న జర్మనుటాంకులతో పోరాడి శత్రువును తరిమివేయుటలో అవి నిమగ్నమై యున్నవి. టాంకుసహాయము లేకపోయినప్పటికిని ముందుకుపోయిన బ్రిటిషుసైనికదళములకు ఆరుపౌండ్లురువుగల గుండ్లను రెండు పౌండ్ల గుండ్లను వరుస పెట్టి త్రేల్చి శత్రుటాంకులను నాశనం చేయు సమర్థతగల టాంకువిధ్వంసకఫిరంగులు కావలసినన్నియున్నవి. ఈసైనికదళములకింతవరకు ప్రతిఘటన మేమీ కలగలేదు. కాని త్వరలో ప్రతిఘటనము ఏర్పడవచ్చును. ఈ దళములు శీఘ్రసంచార సామర్థ్యముకలవి. ఒకచోటినుండి ఒకచోటికి అత్యద్భుతవేగముతో పోగలవు. గడచినకొలదిదినములలో ఇటాలియను సేనను ముప్పుతిప్పలుపెట్టి మూడు వెరువుల నీళ్లు త్రాగించిన న్యూజిలాండు యోధులీ దళములలో నున్నారు. కత్తి తుపాకులను ప్రయోగించి శత్రువును కలవరపరచుటలో వీరికి మంచి ప్రావీణ్యము కలదు.

అలమీన్ ప్రాంతంలో జర్మనులస్థితి

అలమీన్ ప్రాంతములో అలమీనుకు నైరుతిగానున్న కొండప్రదేశములలో నున్న జర్మనుసేనలు దాడులుజరుపు ప్రయత్నము మాని బ్రిటిషుదాడులధాటికి తట్టుకొను స్వరక్షణ ప్రయత్నములోనున్నవి. ఈ వేసవికాలములో ఈవిధముగా జరుగుట కిదిరెండవసారి లేదు. శత్రుసేనయొక్క పార్శ్వభాగముల మీద ఉద్దండయుద్ధము జరిపి వాటిని చెదరగొట్టుచున్నవి. న్యూజీలాండు దక్షిణాఫ్రికా సైనికుల ఫిరంగులు బ్రిటిషు భారతీయ సైనికుల ఫిరంగులును ఒక్క నిమిషమైనను నిశ్శబ్దముగా నుండుటలేదు.

జర్మనులకు చాలా పెద్దఫిరంగులున్నవి

జర్మనుసేనలకు టాంకువిధ్వంసక ఫిరంగులు మాత్రమేకాక 210 మిలిమిటర్ల పడల్పుగల ఫిరంగు లధికసంఖ్యగా నున్నవి. లిబియా ఈజిప్టు యుద్ధములలో ఇంతపెద్ద ఫిరంగులను ఇంతవరకు ఏపక్షమువారును ఉపయోగించియుండలేదు. ఈ ఫిరంగులు నేటిఉదయం బ్రిటిషు శిబిరములపై వరుసగా నుండ్లు పేల్చసాగెను.

మొదటిఘట్టము ముగిసినది

ఈజిప్టుయుద్ధములో మొదటిఘట్టము ముగిసినది. 8వ బ్రిటిషుసైన్యము రాత్రిపగలు పోరాడి సంపాదించిన ఆధిక్యతలను నిన్న నిలబెట్టుకొన్నది. అలమీనుకు నైరృతిగా (దక్షిణమునకు పడమరగా) నిన్నరోజు రేయి జరిగిన పోరాటములో ముందుకుత్రోసుకొనివచ్చుటకు శత్రువు చేసినప్రయత్నములన్నియు విఫలమయ్యెను. బ్రిటిషుటాంకులను సైనికదళములను శత్రుసేన కూడతీసుకొనుటకు ఒక్కక్షణమైనను తీరికలేకుండగ

ముఖ్యమైనస్థలము బ్రిటిషువశమైనది

అలమీనుకు దక్షిణమున పడమరనుండి తూర్పుగావచ్చు ఒక కొండప్రదేశమును వశపరచుకొన్న బ్రిటిషుపక్షసేన నిన్న అలమీనుప్రాంతంలో మరియొక ముఖ్యస్థలమునుండి గూడ జర్మనులను జేదలగొట్టెను. మొట్టమొదటికన్న శత్రుదాడి చాలా తీవ్రమైనది. అది ఫలించకపోవుటవల్ల శత్రువు కొంచెము వెనుకకు తగ్గెను.

శత్రువు ఓడెననుటకు వీలులేదు

అలమీన్ యుద్ధరంగములో శత్రువు ఓడిపోయినానని చెప్పుటకు ఇంకను వీలులేదు.

దక్షిణాఫ్రికాసైనికుల ప్రతాపము

దక్షిణాఫ్రికా మొదటిసైన్యమునకు చెందిన సైనికులు నుంపులుగా బయలుదేరి యుద్ధ

(3-వ పేజీ చూడుడు)

మిత్రరాజ్యాలనౌకానిర్మాణం



జర్మను జలాంతర్గాములు ముంచివేసిన దానికంటె ఇనుమిక్కిలిగా బ్రిటిషు, అమెరికను కౌకలు నిర్మాణం పోరుగా సాగుతున్నది

రాస్టాఫ్‌వద్ద మరల ఆకస్మిక యుద్ధము

ఖార్కాఫ్‌రంగంలో ప్రమాదస్థితి

కుర్‌స్కురంగమున రష్యను లింకను శత్రుదాడుల నిరోధించుచున్నారు

లండన్, జూలయి 7:—

రష్యాయం దిపుడు జరుగుచున్న యుద్ధము ఆన్నిటిలోను ఖార్కాఫ్, కుర్‌స్కు ప్రాంతములలో జరుగుచున్న పోరాటములు చాల ముఖ్యమైనవి. అందునుగూడ కురుస్కునుండి జర్మనులు వొరోనెజ్ నగరముపై సాగించుచున్న దాడి చాల ప్రమాదకరమైనది. జర్మను సేనాసులుగూడ, అచటనే తమబలమును చాల భాగమును కేంద్రీకరించుచున్నారు.

వొరోనెజ్ పట్టణము, ఉత్తరమున మాస్కోనుండి, దక్షిణమున రాస్టావ్‌కు పోవు రైలుమార్గమున పెద్ద రైల్వేజంక్షను. ఈ పట్టణము డాన్ నదికి కొంచెము పడమరగ నున్నది.

ఈ రంగమున రష్యనుసేనలు యెంతయో తీవ్రముగ ప్రతిఘటించుచున్నను గూడ, జర్మను సేనానియగు వాన్ క్రిస్టు, నష్టములనేమాత్రమును లక్ష్యపెట్టక ముందుకు కొట్టుకొనివచ్చుచున్నాడు. ప్రవాదా (రష్యను) పత్రిక విలేఖరి యుద్ధరంగము నుండి వ్రాయుచు, పరిస్థితులు కడుప్రమాదకరముగ నున్నవని తెలియజేసెను. రష్యను సేనాసులు, యెక్కువ ప్రమాదకరముగ నున్న ప్రాంతములలోనికి, తమ టాంకుదళములను నడిపించుచు, శత్రులవడ్డగ్గించుచున్నారు. యీ ప్రాంతమునందలి రష్యనుసేనలు, అయిదుదినములుగా, అహోరాత్రములు బ్రహ్మాండమగు శత్రుదాడుల నిరోధించుచు పోరుచున్నారు.

లండను, జూలై 7:—

కడచిన అర్ధరాత్రివేళ రష్యనుసైనికాధికారులు గావించిన ప్రకటనయం దిటుల తెలుపబడెను. వరోనెజ్‌కు పడమరగను, స్టార్యా ఓస్కోలునకు నైరుతి మూలగను యుద్ధము కడు తీవ్రముగ సాగుచున్నది. మన సేనలు, చాల ప్రదేశములను వదలివేసెను. ఇతరప్రాంతములయందలి యుద్ధపరిస్థితులయందెక్కువ మార్పులు లేవు.

స్టార్యా ఓస్కోల్ నగరము కుర్‌స్కునకు ఆగ్నేయమునగను, వరోనెజ్ పట్టణమునకు నైరుతిమూలగను సముద్రమున నున్నది.

కుర్‌స్కు ప్రాంతమును జర్మను సేనలు, ఒకానొకసదిని దాటుటకుగాను రష్యను సైనికసంస్థలను కొంతవరకు చేదించినవనియు, అచ్చటను ఉభయపక్షములకును దారుణముగ పోరాటము నెలకొనుచున్నదనియు, రష్యనుప్రకటన తెలుపుచున్నది.

లండన్, జూలై 6:—

అసలిస్టు ఇట్లు వ్రాయుచున్నాడు:—

రష్యారంగములో నిప్పుడు జర్మనుల పోటు చాల జోరుగా జరుగుచున్నది. ఉత్తర

శాసనసభ-కాంగ్రెసుపార్టీ

నాయకత్వమునకు పోటీ

(మా ప్రత్యేక విలేఖరి)

బెజవాడ, జూలై 7:—

మదరాసు కాంగ్రెసు శాసనసభాపార్టీ ఈనెల 15 వ తేదీన క్రొత్త కార్యవర్గసభ్యులను ఎన్నుకొనుటకు సమావేశమవుచున్నది. పార్టీనాయకత్వమునకు, శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు అభ్యర్థిగా నిలిచెదరని తెలియుచున్నది.

రాష్ట్రసంఘాన్ని నిందించలేదు

ఆంధ్ర కాంగ్రెసుకు శ్రీ సాంబమూర్తిగారి ప్రత్యుత్తరము

నామీద చర్యకు ఆధారంలేదు

అసెంబ్లీ అధ్యక్షునివైపు బెదరింపులు కూడదు

మదరాసు, జూలై 6:—

మదరాసు అసెంబ్లీ అధ్యక్షుడు బులుసు సాంబమూర్తిగారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శికొక వుత్తరమును వ్రాశారు. దాని ప్రతిని భారత కాంగ్రెసు ప్రధానకార్యదర్శికి పంపారు. ఆ లేఖలో సాంబమూర్తిగారీలాగు వ్రాశారు.

"21-6-42 న మీరువ్రాసిన వుత్తరము నాకు చేరినది. 18, 19-6-42 తేదీలలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్య



సంఘసభలో చేయబడిన తీర్మానము నకలును కూడా మీరు మీ లేఖతోకూడా నాకు పంపారు. అదికూడా నాకుచేరింది.

ఆ తీర్మానమును చదువగా నాకు చాలా ఆశ్చర్యము కలిగింది. నేనవలంబించిన పద్ధతి వల్ల మీ సంఘమును నే నవమానపరిచినట్లు మీ సంఘంవారు భావించుట పొరబాటు. మీ సంఘమును అవమానపరచవలెనన్న వుద్దేశము నా కెంతమాత్రము లేదు.

లెజిస్లేటివు అసెంబ్లీ అధ్యక్షుడుగావున్న వ్యక్తిపైని ఆ హోదాలో వక పార్టీకి సంబంధించిన వకసంఘమువారు ముఖ్యముగా కార్యనిర్వాహకసంఘమువారు తమకు గల

(3-వ పేజీ చూడుడు)

మునిసిపాలిటీ సోషలిష్టు సంస్థ

—(*)—

ఏ.ఆర్.పి. అధికారేతర్ల వశం కావాలి

"డ్రెయినేజిపనుల కేగాక లలితకళాభివృద్ధికికూడ పాటుబడాలి"

కార్పొరేషనుసన్మానానికి మెహ్తారాలిగారి జవాబు

మద్రాసు, జూలై 7:—

మదరాసు కార్పొరేషను సంఘంవారు నిన్నసాయంకాలం బొంబాయి మేయరు యుసఫ్ మెహరాలిగారికి సన్మానపత్రమొసంగిరి. సభామందిరమంతయు పూలతోరణములతో నలంకరించబడెను. మేయరు వి. చక్రయ్యనెట్టిగారు, కమిషనరు, సభ్యులు వారికి సన్మానమొసంగి, పోబోతీయుట జరిగినాక సభాశాలకు తెచ్చిరి. కార్పొరేషను సభ్యులను, ఉద్యోగులను మేయరుగారు మెహరాలిగారికి ఎరుకపరచినాక, సన్మానపత్రము చదివిరి. మెహరాలిగారి దేశాభిమానమును కొనియాడి దేశానికి కష్టదశలో వారు ఇండియా సింహద్వారమగు బొంబాయి నగరాధ్యక్షుతవహించుటచే వారి బాధ్యతలు ఎక్కువగ నుండునని దలంచుచు, వారి యత్నములన్నియు ఫలించుగాక యని సన్మానపత్రమునందు కోరిరి. చెన్నపట్టణము యిదివరకు ఖాళీచేయబడి, యింకను ఆచిహ్నము లగపడుచునే యున్నదనియు నూతనపరిస్థితుల ననుసరించి కార్పొరేషను ఏ. ఆర్. పి. సిబిలు డిఫెన్సు పనుల బాధ్యత వహించవలసివచ్చుచున్నదనియు, రాబడి తగ్గిపోవుచున్నదనియు, ముందేమి జరుగునో చెప్పలేమనియు సూచింపబడెను.

మెహరాలిగారు బదులు చెప్పుచు, బొంబాయిమేయరు యీవూరు వచ్చుట కిదే ప్రథమమని చెప్పుచు, తనకీ సన్మానము చేసినందుకు కృతజ్ఞతతెల్పుచు, తానుదయం చూచిన మునిసిపలుసంస్థలన్నిటా నిర్వహింపబడుచున్నందుకు సంతసం తెలిపిరి. మదరాసు బొంబాయిలు రెండును ఇండియాకు ద్వారములవంటి వేననియు, రెండింటిలో వివిధదేశాలవారు కొద్దిగనో గొప్పగనో నివాసమున్నారనియు, ప్రమాదం రెండింటికి ఒక్కలాగే నుండనియు చెప్పిరి. బొంబాయి నుండికూడ ప్రజలు వెడలిపోయి రాబడితగ్గినదనియు, అదివరకు 8000 పైగా పుట్టుకల సంఖ్య ఉండగా, యిపుడు 415 కి దిగిందనియు, సుమారు 5 లక్షల జనం వెడలిపోయి యుందురనియు తెలిపిరి.

కార్పొరేషనువారి ఏ. ఆర్. పి. సిబిలు డిఫెన్సు పనులగూర్చి చెప్పుచు, ప్రభుత్వంవారు అన్నిపనులు చేయమంటూగు కాని అధికార మివ్వరనియు, ఈ విషయమున బంబాయి ప్రభుత్వంతో దీర్ఘరాయబారములు జరిపి తామొక రాజీకి వచ్చితిమనియు, దానివల్ల ఏ. ఆర్. పి. పనుల అధికారం పూర్తిగ అధికారేతరసంఘం స్వాధీనంలో నుండునని యు, దానిలోనుండు 16 మంది సభ్యులలో సగంమందిని కార్పొరేషను ఎన్నుకొని, మిగిలిన సగంమందిని కార్పొరేషను ఆమోదించువారినే ప్రభుత్వంవారు నియమింతురనియు తెలిపిరి. ఇటువంటి పనులు అధికారవర్గముల స్వాధీనంలోనుంటే ప్రజల తోడ్పాటులేక ఎన్నిటికి సమర్థంగా నిర్వహింపబడలేవనిరి.

మునిసిపలు నాటకశాల

బొంబాయి కార్పొరేషను జెలకాల్పి నిర్వహించుచున్న సంస్థలగూర్చి తెలిపి, కార్పొరేషనువారు డ్రెయినేజి పనులుబాగా నిర్వహించుచున్నామంటే చాలదు, అవి ఎలాగుబాగుంటాయి, మునిసిపలు సంస్థానికి నివాసుల విజ్ఞానాభివృద్ధిచేసే బాధ్యతకూడా గలదు. న్యూయార్కునగరం పోయినపుడు అచటిమేయరు తనను, మామునిసిపలు తిత్రేటరు (నాటకశాల) కూడ చూడుమని నాకు సూచించేడుకాని, డ్రెయినేజిపనులుచూపలేదనిరి. మునిసిపలు సంఘములు మంచి నాటకశాలలను కూడ కట్టించాలి. విద్యా

(4-వ పేజీ చూడుడు)

హాలిఫాక్సుప్రభువు

సంప్రదింపులకై బ్రిటను వెళ్ళెను

లండన్, జూలై 6:—

వాషింగ్టన్‌నందలి బ్రిటిషు రాయబారి హాలిఫాక్సు ప్రభువు ప్రభుత్వమువారితో సంప్రదించుటకై గత వారాంతమున విమానముపై లండన్ వచ్చెను.

వాడపల్లి పడవ ప్రమాదము

మరణించిన దొకరే

ఏలూరు, జూలై 5:—

ఈనెల 2 తే ఆంధ్రపత్రికలో అత్తిలి నుండి బయలుదేరిన ప్రయాణికుల పడవ యొకటి వాడపల్లివద్ద నదిలో మునిగిపోయి, 40 మంది జనులు మరణించిరని ప్రకటింపబడినవార్త విషయములో, మరణించినది ఒక 60 సం॥ ముదలివాడు మాత్రమే యని తెలియవచ్చినది.

విశదములివి. 30 తే మధ్యాహ్నం అత్తిలినుండి బయలుదేరి వచ్చిన రెండు పరకులు పడవలు గోదావరినదిలో ఆనకట్టకు ఎగువన 1½ మైలు దూరములో చుండెను. ఇంతలో ఆకస్మాత్తుగా విపరీతమైన గాలివీచుట ఆరంభించెను. ముందునడచుచున్న చిన్నపడవయందు 10 మంది ప్రయాణికులు పరకులు యుండెను. పెద్దపడవ రెండవది. చిన్నపడవకు కొలదిదూరములో నడచుచుండెను. గాలివేగమువలన తెరచాపను దింపుటకుకూడ వీలుకాలేదు. యింతలో ముందుపడవ నీటిలోని యిసుకతిప్పకు తగులుకొని ఆగిపోగా వెనుకవచ్చు నీ పడవ వేగముతో వచ్చి దీనికి తగులుటవలన చిన్నపడవ తలక్రిందులయ్యెను అందలి ప్రయాణికు లందరు ఈదుకొని వడ్డునకు చేరికొనిరి. అపుడు అందరూ బయటపడిరాయను విషయము ఎవరూ ఆలోచించలేదు మరునాడు పడవ సరిచేసిచూడగా అంగీ 60 సం॥ ముసలి లోపల చిక్కుకొనిపోయి మరణించినసంగతి తెలిసెను. (స్వ. వి.)

చల్లపల్లి ఎస్టేటు భూముల బలవంత ఆక్రమణ

27 గురు అరెస్టుచేయబడుట

బందరు, జూలై 5:—

చల్లపల్లివద్దనున్న లక్ష్మీపురము, మంగళాపురము గ్రామములలో యున్న చల్లపల్లి ఎస్టేటు భూములను మంగళాపురమునకు చెందిన 13 మంది రైతులును, చల్లపల్లి మాదిగవారు 13 స్థరును బలవంతముగా ఆక్రమణ చేయుచున్నారనియు, ఆక్రమణదార్లు శ్రీ చల్లపల్లి నారాయణరావుగారి ప్రోద్బలము పొందియున్నారని చల్లపల్లి పోలీసువారికి రిపోర్టు రాగా, చల్లపల్లి పోలీసువారు 13 మాదిగలను, 13 మంది రైతులను, శ్రీ నారాయణరావుగారిని 2-7-42 వ తేదీన అరెస్టు చేసిరనియు, అనగిడ్డ సబు మేజిస్ట్రేటుగారు 27 మందికి రిమాండు నిచ్చిరనియు తెలియుచున్నది. కేసును పోలీసువారు విచారించుచున్నారు. (స్వ. వి.)

ఇండియా గవర్నమెంటు

1951-54 (2వ యిస్యూ) 3% ఋణము

(మూడవ డిఫెన్సు ఋణము)

1951 సం॥ కంటె ముందు కాకుండయున్నూ, **1954** సం॥ కంటె మించకుండయున్నూ సరికి సరిగ ఈ ఋణము తీర్చబడును.

చందాలు నగదుపూర్వకముగా యెంతమొత్తమునకైనను **1942** జూలై 8-వ తేదీనుండి తరువాత తెలియవరచు తేదివరకు తీసికొనబడును.

1942 జూలై 8-వ తేదీ మొదలు **1942** జూలై 11-వ తేదీవరకు ఋణపత్రములఇష్యు విలువ రు. 100-10-8 లు. తరువాత వారమునకు నూటికి 8 వైసలు వంతున హెచ్చుచుండును. ఈ విధముగా వారమువారము హెచ్చింపబడు మొత్తము సెక్యూరిటీల మీద అగు నికరము వడ్డీకి సరిపోవుచుండును.

నోటిఫికేషన్ ప్రతులు దరఖాస్తు ఫారములు, రిజర్వు బ్యాంక్ ఆఫ్ యిండియా తాలూకు, బొంబాయి, కలకత్తా, కాన్పూరు, ఢిల్లీ, మద్రాసు ఆఫీసులలోను, ఇతరచోట్ల యింపీరియల్ బ్యాంక్ ఆఫ్ యిండియా బ్రాంచీలలోను, గవర్నమెంటు ట్రెజరీ లన్నిచోట్లను దొరకును.

కావలెను

పశ్చిమగోదావరి డిస్ట్రిక్టుబోర్డు

ఈ డిస్ట్రిక్టుబోర్డు క్రింద నున్న దిగువ దాఖలా ఆసుపత్రి రూరల్ డిస్పెన్సరీలలో రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లుగా పనిచేయుటకు సరియైన అర్హతి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. సదరు దరఖాస్తులు దిగువ సంతకము చేసినవారికి 1942 జూలై 10-వ తేదీలోపుగా చేరవలెను. లోకల్ ప్రాక్టీషనర్లకు ఆధిక్య మొసంగబడును.

(1) చాగల్లు, (2) ఖండవల్లి, (3) పుల్ల, (4) ధర్మాజీగూడెం, (5) జక్కారం.

పశ్చిమగోదావరి జిల్లాబోర్డు ఆఫీసు యేలూరు 3-7-42 | (సం.) ఎం. రంగయ్య, ప్రెసిడెంటు.

నోటీసులు

కాకినాడ డి॥ ముం॥ కోర్టులో
O. P. 10/1942.

Between,

పిటీషనరు:—కొంచూరి శేషమ్మ.

And

రెస్పాండెంట్లు:—కొంచూరి వెంకట్రామయ్య వగైరాలు.

పిటీషనరు, తన భర్తయైన 1-వ రెస్పాండెంటుపై separate maintenance నిమిత్తం దాఖలుచేసిన, పాపరుదావా డి 21-7-42 తేదీకి వాయిదా అయియున్నది సదరు తేదీని 1-వ రెస్పాండెంటు కోర్టువారి యెదుట పగలు 11 గంటలకు హాజరై ఆక్షేపణ చెప్పకోనియెడల exparte చేసి తీర్పు చేయుదుమగును.

Cocanada 6-7-42. } కేసులకొండ రామారావు, Vakil for Petitioner

జయపురం ఏజన్సీ సబ్ జడ్జికోర్టు
ఒ. యస్. 94/37
అమలు నెం. 51/41 రు

వాది:—శ్రీ జయపురం మహారాజావారు,

ప్రతివాదులు:—త్యాడ పూనపాటి రాజ మోహనరాజు వగైరాలు.

4-వ ప్రతివాది:—సోమశాంతి శ్రీరాములు,
5-వ ప్రతివాది:—డిటో అనంతరామయ్య,
6-వ ప్రతివాది:—డిటో శ్రీధరుడు గార్లకు-సాకిను-పాలూరు ధరి మజ్జులపేట.

పైనుదహరించిన ముద్దాయి ప్రతివాదులకు తెలియజేయడమేమనగా, వాదిగారైన శ్రీ జయపురం మహారాజావారు, సదరు ప్రతివాదులపైని ఒ. యస్. నెం. 94/37 లో పొందిన డిక్రి అమలుచేయకోరి, కోర్టువారికి దరఖాస్తు చేసికొన్నందున, సదరు దరఖాస్తు, తే 30-7-42 ది నాటికి, వాయిదా పడినందున, మీకు సదరు దరఖాస్తుకు ఏమైన ఆక్షేపణలున్న, కోర్టువారికి తెలియజేసుకోవలెను.

ఆ. జగన్నాధశాస్త్రి,
వాదిగారి ముక్త్యార్

మైలాపూరు హిందూ పర్మనెంటు ఫండు లిమిటెడ్.

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 31-10-1941 తో సమాప్తమైన సంవత్సరపు ఆదాయవ్యయపట్టికను డైరెక్టర్ల నివేదికను ఆమోదించుటకును, ప్రత్యేక తీర్మానములను, ఇతర డైరెక్టర్లు, షేర్‌హోల్డర్ల ప్రతిపాదనములను విచారించుటకును, డైరెక్టరేటు ఎలక్షనుకు అభ్యర్థులను నామినేటు చేయుటకును, ది 1942 సం॥ జూలై 19-వ తేదీ ఆదివారము మధ్యాహ్నము 2 గంటలకును, అవసరమగుచో తర్వాత ఆదివారములవాడు అదే వేళకును, మైలాపూరులోని శ్రీ కపాలేశ్వర ఆలయం వద్ద బెత్ మాడాస్ట్రీటునందలి నెం. 22, 23 లలోని యీ ఫండుయొక్క రిజిష్టర్డు ఆఫీసునందు, యీ పై ఫండుయొక్క షేర్‌హోల్డర్ల 69-వ సాధారణ వార్షికసమావేశము జరుగును. డైరెక్టరులయెన్నిక యీ ఫండ్ యొక్క రిజిస్టర్డుఆఫీసునందు ది 26-7-42 వ తేదీన మధ్యాహ్నము 2 గం॥లకు ప్రారంభిమగును. షేరుహోల్డర్లందరు హాజరు కావలెనని కోరబడుచున్నారు.

మీటింగులలో హాజరగుటకు, ఓటుచేయుటకు షేర్‌హోల్డర్లు తమ షేర్ సర్టిఫికెట్టును చూపినచో అనుమతింపబడుదురు. 10-7-42 వ తేదీతర్వాత చేర్చుకొనబడిన షేర్‌హోల్డర్ల విషయములో నుత్తరువు తమ ఆర్ డి. ప్యాస్ పుస్తకములను చూపించవలెను. షేర్ సర్టిఫికెట్టు పోయినను లేక చెడిపోయినను షేర్‌హోల్డర్లు, డూప్లికేటు షేరుసర్టిఫికేటు కొరకై నాల్గణాల దరఖాస్తు పెట్టుకొనవలెను. సదరు దరఖాస్తు ది 1942 సం॥ జూలై 10 వ తేదీ లోపుగా సెక్రటరీగారికి చేరవలెను. ఒరిజినల్ షేర్ సర్టిఫికెట్టు తీసికొనువారు ది 1942 సం॥ జూలై 10-వ తేదీలోపుగా సెక్రటరీగారికి వ్రాసుకొనవలెను.

మైలాపూరు, 1942 జూలై 6. } (అనుమతిని) కే. వినాయకం, బి-ఏ, బి యల్., సెక్రటరీ.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ నిజజ్యేష్ఠ బ॥ దశమి 1942 సం॥ జూలై 8 బుధవారం

బు॥ ద ఉ 7-33 భర సా 4-36 వర్జ్యం లేదు.

బ॥ ఏకాదశి జూలై 9 గురువారం

సు॥ ఏ ఉ 8-54 కృ సా 6-43 వర్జ్యం ఉ 5-40 మొ 7-24 కు.

ఆంధ్రపత్రిక
1942-వ సం॥ జూలై 7 తేది
మంగళవారము

మితవాదుల ఖండన

రాజప్రతినిధి కార్యనర్గ విస్తరణము, ఈ దేశమునందలి మితవాద ప్రజాభిప్రాయమునుగూడ ఏమాత్రమును సంతృప్తిపరుప గలుగలేదు. పూనాయందు సమావేశమైన మితవాదపక్ష కార్యవర్గ మీ మార్పులను ఖండించుచు, "కేంద్రమున జాతీయ ప్రభుత్వమును నెలకొల్పి, దేశమునం దిపుడు వ్యాపించియున్న మానసిక ప్రవృత్తిని పూర్తిగ మార్చిననే తప్ప, యుద్ధనిర్వహణమునకు భారతీయులు తమ శక్తి సంతను ఉపయోగించి తోడ్పడు అవకాశము లేమాత్రమును గనుపింపవు." అని ప్రకటించిరి. ఇది ఈదేశమునందలి ప్రతివ్యక్తియొక్క అభిప్రాయమును స్పష్టముగ నెల్లడించుచున్నది.

భారతీయు లింతగ వాంఛించుచున్న స్వపరిపాలనాధికారమును నిరాకరించి, కార్యవర్గమునందలి భారతీయ సభ్యుల సంఖ్య నపెంచించి యూరకొనుట వలన, బ్రిటను సదుద్దేశముల గురించియే శంకింపవలసి వచ్చుచున్నది. కొత్త కార్యవర్గ మనమూడింట రెండువంతులు భారతీయులు గనుండుటచే ఇది ఇంచుమించు జాతీయ ప్రభుత్వమే గని కొంద రనుచుండిరి. కాని అదిమున భారతీయాభిప్రాయమున కెట్టి ప్రాముఖ్యత గాని లభించు నని తలంచుట పొరబాటు. రాజప్రతినిధి కార్యవర్గమునం దిటీవల ననుసరింపబడుచున్న పద్ధతులవలన—ముఖ్యమగు పరిపాలనాంశము లన్నియు, సమష్టిగ కార్యవర్గముచే చర్చింపబడునని గాని అం దధికసంఖ్యాకుల నిర్ణయము పాటింపబడు నని గాని తలంచుట కెట్టి అవకాశమును లేదు. కార్యవర్గనిర్ణయముల త్రోసిపుచ్చి స్వంతవిచక్షణ ననుసరించి వ్యవహరించుటకు రాజప్రతినిధి కిపుడు సర్వాధికారములు గలవు. అదిగాక రాజప్రతినిధియు, కార్యవర్గమును ఏకాభిప్రాయులై యున్నవిషయములయందు గూడ, బ్రిటిషు ప్రభుత్వమందలి భారతమంత్రి, అడ్డుదగిలి వారి నిర్ణయముల రద్దుచేయవచ్చును. ప్రస్తుతము కేంద్రప్రభుత్వమునందు భారతీయులు అధికసంఖ్యాకులుగ నున్నను, భారతమంత్రి అడ్డుదగులుటచే, ఏ దేశమునకో మోటారు, నౌకా నిర్మాణప్రయత్నముల నెటులవదలు కొనవలసి వచ్చెనో, ప్రజలకు తెలియని విషయము గాదు. అందుచే సదరు తేజబహద్దరు సప్రూగారు, ముడిపినట్లు భారతమంత్రియొక్క నియంత్రత్వము తొలగునువరకును, కేంద్రప్రభుత్వమున నెందరు భారతీయు లుండియు ప్రయోజనము లేదు.

భారతమంత్రి ఎమరీగారు రిటీవల, పార్లమెంటునందు జవాబుసగుచు, భారతరాజకీయ పక్షములతో సమాధానము కుదుర్చుకొనుటకు, బ్రిటిషు ప్రభుత్వమువారు తాముగ నిపుడెట్టి ప్రయత్నమును గావింపరని తెల్పిరి. దీనినిబట్టి, యుద్ధమున భారతప్రజాబాహుళ్యముయొక్క సహకారమును సంపాదించుటకు వారిపుడం తగ గోరుటలేదని భావింపవలసియున్నది. భారతదేశమువిషయమున, బ్రిటిషుప్రభుత్వ మిటీవల అమరికా ప్రభుత్వముతో సంప్రదింపకుండ వ్యవహరించుట లేదు. అందుచే, రాజప్రతినిధి కార్యవర్గ విస్తరణను, గూడ అమెరికను అధికారులతో సంప్రదించి యుండవలెను. లేనిచో రాజప్రతినిధి ఈ నియోజనముల ప్రకటించుటకు ఇన్నివాయిదాలు వేసి యుండనక్కర లేదు. ఇటీవల—చర్చిలు—రూజ్వెల్టు సమావేశమున భారతసమస్య గూడ చర్చింపబడినటుల దెలియుచున్నది. క్రిప్సురాయబారముల సమయమున ఈ దేశమునను న్న కర్నలు జాన్సన్ గూడ, ఆ సమయమున వాషింగ్టను నగరమునందే యుండెను. ఆ చర్చల యనంతరమే రాజప్రతినిధికార్యవర్గము విస్తరింపబడుటచే, అమెరికా ప్రభుత్వము గూడ దీని నామోదించెనని తలంపవలసి యున్నది. అమెరికాగారు పైవిధముగ సమాధాన మొసగినపుడు — అమెరికా ప్రభుత్వవైఖరిని దృష్టియందుంచుకొనియే యుండవలెను. ఇది ఆంగ్ల- అమెరికా దేశములు - సంగ్రామానంతరము భారత స్వాతంత్ర్యము విషయమున అనుసరించు విధానమును గురించి, భారతీయుల కేమాత్రమును నమ్మకము గలిగింపజాలదు.

వ్యాఖ్యలు-విమర్శలు

కాంగ్రెసు ప్రభుత్వమువారు గావించిన కార్యములకు అడ్డైజరు ప్రభుత్వమువారు క్రమక్రమముగ స్వస్తి చెప్పుచున్నారు. మూడేండ్లుగ ఈ విధానము నానాటికి బలపడుతూ వస్తున్నది. తొలుత కాంగ్రెసు ప్రభుత్వమువారి చాలునవే వీరును పోరు రాయను త్రుమ పొడగట్టెను. వారు గావించిన కృత్యముల వీరు ఎంతమాత్రము ముట్టుకొనట్లు గన్పించెను. కాంగ్రెసు మంత్రులిచ్చిన పట్టాలు గ్రాంటును వీరును మంజూరు చేయుటయు, వారి మద్యనిషేధ విధానమును వ్యాపకము చేయకపోయిననూ తదిధానమునే అవలంబించుటయు ఈ భ్రమ నిజమా అనుటకు ఒకింత తోడ్పడినవి గాని ఇంకలోనే వార్ధా విద్యావిధానమున తర్ఫీదు నిచ్చు వార్ధా ట్రెయినింగ్ స్కూలును రద్దు చేసిరి గాని అధికారేతరులచే నడుపబడుచున్న బందరులోని ఆంధ్రజాతీయ కళాశాలకు గ్రాంటు నిచ్చుచుండిరి.

గత సంవత్సర మీ పాఠశాలకు గూడా వార్ధా విద్యావిధానమున తర్ఫీదు బొందు ఉపాధ్యాయుల కెట్టి జబ్బును సహాయము చేయకుండ జిల్లాబోర్డులు నిషేధించిరి.

* * * *

అంతటితో నాగక ఈ పాలసీ మరియొక అంతు ముందునైచిరి. వార్ధాపద్ధతి, ప్రాతిపదిక విద్యను, విద్యాలయములను నడపుట జిల్లాబోర్డులపద్ధతి గాదు గావున ఈ సంస్థయందు తర్ఫీదు నిచ్చుటకు ఉపాధ్యాయుల పంపరాదని ప్రభుత్వమువారొక ఉత్తర్వును జారీ చేసిరి. అంతటితో నాగక ఈ పాఠశాలలో తర్ఫీదు పొంది సహాయ పాఠశాలలు కడపుకొను ఉపాధ్యాయుల కెట్టి సహాయమును నిర్వహించ వద్దని విద్యాశాఖ డైరక్టరు మరియొక హుకుం జారీచేసిరి. ఈ రాష్ట్రములో వార్ధా విద్యావిధానమున తర్ఫీదుపొంచ్చి హెచ్చు ఆదరమును పొందిన దీసంస్థయొక్కటేలేదు. ప్రభుత్వ మీ సంస్థను ఇట్టినిరాదరణ చూపుట దేనికో అర్థము కావుటలేదు అనును. విద్యాశాఖ డైరక్టరు ఇట్టిచర్యకు గనుంగుట కెట్టిన్యాయమును గనుపించరు. ప్రాతిపదిక విద్యాలయముల ప్రారంభించుటా, లేదా అనునది జిల్లాబోర్డులకు, జిల్లాబోర్డు సభ్యులకు సంబంధించినది. క్రిందటి సంవత్సరము వరకు స్టయిపెండులు నిచ్చుచున్న సహాయ పాఠశాలలకు తమ బాధ్యతపై తర్ఫీదుబొందు ఉపాధ్యాయులకు విద్యాశాఖడైరక్టరు ఒకముందుగూడ సహాయ మొసర్చుట కెట్టి ఆక్షేపణయు నుండరాదు.

భారత కాంగ్రెసు కార్యసంఘసభ

ఎన్నికల తీర్మానము

మౌలానా అజదుగారి వివరణము

వార్ధా, జులై 6:—

భారతకాంగ్రెసు మహాసభా ప్రతినిధులు మొదలినవారి యెన్నికలను గురించి నేడు కార్యసంఘసభలో చేయబడిన తీర్మానము విషయములో మౌలానా అబుల్ కలాం అజదుగారు వివేకురులతో ఈలాగు చెప్పారు.

"కాంగ్రెసు నిబంధనల ప్రకారం అన్ని సంఘములు సరిగా పనిచేస్తూ వుండేనేను చెరసాలనుంచి యీవలకు వచ్చినది మొదలు దీనిని గురించి ఆలోచిస్తూనేవున్నాను. బాగ్దోలీ, వార్ధా, అలహాబాదులలో జరిగినసభలలో చాలా ముఖ్యమైన అంశములను గురించి తీర్మానములు చేయబడినందున ఎన్నికలను గురించి ఆలోచించుట కవకాశములుగలగలేదు, ఇప్పుడు ఎన్నికలు జరగక తప్పదని కార్యసంఘసభ్యులందరు ఏకగ్రీవంగా నిశ్చయించారు.

భారతకాంగ్రెసు మహాసభ

1939 లో రామఘురులో కాంగ్రెసు మహాసభ జరిగినతరువాత మళ్ళీ కాంగ్రెసు మహాసభ జరగలేదుగనుక దానిని జరపవలసిన అవసరము యీ సంవత్సరము కలిగెనుకనుక ఈ సంవత్సరము కాంగ్రెసు మహాసభ కూడా జరుపబడును. కాని యీ సంవత్సరము మహాసభ జరుగుతుందని నేను నిర్ధారణగా చెప్పజాలను.

బూలాభాయిగారు రాజినామా నిచ్చుట

"నా ఆరోగ్యము సరిగాలేనందున నేను కార్యసంఘములో సభ్యుడనుగా వుండజాలను. నా రాజీనామా నంగీకరించవలెను" అని భూలాభాయి దేశాయిగారు వ్రాసిన వుత్తరము యీ వాళ్ళ మధ్యాహ్నము 12 గంటలకు నాకు చేరింది.

సాంబమూర్తి

సి. ఆర్, గార్లపైని చర్యజరుపుట

సాంబమూర్తిగారిమీద ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారున్నూ రాజగోపాలాచారిగారిమీద తమిళరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారున్నూ చర్య జరుపవలెను. అటుతరువాత సాంబమూర్తి, సి. ఆర్. గార్లు భారతకాంగ్రెసు కార్యసంఘము వారికి అప్పీలుచేస్తే అప్పుడు దానినిగురించి భా. కాం. కార్యసంఘమువారాలోచిస్తారు.

కమ్యునిస్టులమీద చర్య

కాంగ్రెసువారిలో కమ్యునిస్టులు కొందరు కాంగ్రెసువారి నిర్ణయములకు పూర్తిగా విరుద్ధమైనపద్ధతి నవలంబిస్తున్నందున, వారిమీద చర్య జరుపుటను గురించి భా. కాం. కార్యసంఘమువారాలోచిస్తున్నారని తెలిసింది.

ఘుమారు రెండు నెలలక్రిందట యువజన సభ అనే పేరుతో మదరాసు గోఖలేహాలులో ఒక సమావేశం జరగడం, పోలీసవారు కాపలాకాయడం, యువకు లందరినీ సభసరాసీయకపోవడం, సభలో అల్లరి చెలరేగడం, ఉద్రేకంలో కొన్ని వుపన్యాసాలూ తీర్మానాలూ జరగడం, చివరకు అసమగ్రంగా సభ ముగియడం యిదంతా పాఠకులింకా మరిచివుండరు.

* * *

మద్రాసులోని యువజనసంఘాలతో వేటితోగాని సంప్రదించందే పైచిత్తనుపర్వాటుచేశారనీ, యువజనసంఘాలప్రతినిధులు చాలామంది సభకు రానేలేదనీ, సి. ఆర్. గారి పాకిస్థాన్ ప్రచారాన్ని బలపరిచే నిమిత్తమే ఈ సభ సృష్టింపబడిందనీ, అందుచేత సదరు సభలో ఆమోదింపబడిన తీర్మానాలు యువజనుల నిర్ణయాలుగ పరిగణింపబడరాదనీ యువజనప్రతినిధులు అనేకులు అప్పుడే తమ అసమ్మతిని తెలియజేశారు.

* * *

నిన్నటిదినం బొంబాయిమేయరు శ్రీ మెహరాలీగారిచే ప్రారంభించబడిన మదరాసు యువజన మహాసభవారు కాంగ్రెసునిర్ణయములను బలపరచి పాకిస్థాన్, ద్రావిడస్థానాది ప్రత్యేక సాంఘికవాదాలను ఖండించి, సంయుక్తనియోజకవర్గాలనభిరుచిచేసి, యువజనుల కర్తవ్యాన్ని చక్కగా విశదం చేశారు. సామ్యవాదనాయకులైన శ్రీ మెహరాలీగారు నేటి భారతరాజకీయాల్లో గాంధిమహాత్ముని నాయకత్వం ఏవిధంగా శిరోధార్యమో, పాకిస్థానవాదం ఏవిధంగా నిరాశాజనకమో విపులంగా నిరూపించారు. చెన్నరాష్ట్రంలోని యువజన లిక్కమీదట సంబద్ధం పీడి, సందేహం పోనాడి దేశవిమోచన ప్రయత్నానికి నడుములు బిగించాలి.

డోనులో పాఠశాల

డోనులో 4 వ తేది సర్ ఎం. స్టాన్లీగారు శ్రీకన్యకాపరమేశ్వరి మిడిలుస్కూలు పారంభోత్సవం జరిపిరి. పురప్రెడ్డులు పలువురు ప్రారంభోత్సవమునకు ఆహ్వానింపబడిరి. (ఇ. వి.)

రాజగోపాలాచారిమీద విశ్వాసం లేదు

(*)

ముత్తురంగ మొదలిగారి తీర్మానము

డా॥ సుబ్బరాయన్ ప్రభృతులకు కామరాజనాడారుగారి జవాబు

మద్రాసు, జూలై 7:—

మద్రాసు లెజిస్లేటివు కౌన్సిలు సభ్యుడైన సి. యన్. ముత్తురంగ మొదలియారుగారు జూలై 15 తేదీన జరుగు మద్రాసు శాసనసభ్యుల సమావేశంలో ఈక్రింది తీర్మానమును ప్రతిపాదించెదనని తెలిపిరి:—

ఏప్రిలు 23 తేదీన పార్టీ సమావేశంలో చేసిన తీర్మానమును ఇందుమూలముగా రద్దు చేయును అలహాబాదులో జరిగిన అఖిల భారత కాంగ్రెసుసంఘ నిర్ణయములను పార్టీవారు అంగీకరించి అ. భా. కాంగ్రెసు సంఘమువారు నిర్వహించిన కార్యక్రమమును కొనసాగించవలసినదని ప్రజలను కోరుచున్నారని తీర్మానింపడమైనది.

కాంగ్రెసు నిర్ణయములకు వ్యతిరేకంగా కొంచరుసభ్యులు ప్రచారం జరిపినందుకు పార్టీవారు నిరసించుచూ కాంగ్రెసు అభ్యర్థులుగా కాంగ్రెసు సంస్థలఆజ్ఞలను నిర్ణయములను అంగీకరించి శిరసావహించెదమని ప్రమాణం చేసి పార్టీ సభ్యులు ఆ ప్రమాణానికి లోబడియున్నారు. కాబట్టి, అట్టి ప్రచారములో పాల్గొన గూడదని సభ్యులను పార్టీవారు ఆజ్ఞాపించుచున్నారు. పార్టీ శిక్షణను, కాంగ్రెసు శిక్షణను తిరస్కరించి వర్తించిన సభ్యులపైన తగిన అన్ని చర్యలను తీసుకొనవలసినదని ఈ పార్టీవారు తమ కార్యనిర్వాహకసంఘమును కోరుచున్నారు. పార్టీనాయకుడైన సి. రాజగోపాలాచారిగారు అఖిల భారత కాంగ్రెసుసంఘ నిర్ణయములగురించి తగదా లేవదీసిరి కాబట్టి ఈ పార్టీవారు కాంగ్రెసు వర్కింగుకమిటీ అ. భా. కాంగ్రెసు సంఘముతో తమ సంపూర్ణ ఏకాభిప్రాయమును తెలుపుచూ, పార్టీనాయకుడైన సి. రాజగోపాలాచారిగారిపైన తమకు విశ్వాసంలేదని ప్రకటించుచున్నారు."

సుబ్బరాయ ప్రభృతులకు కామరాజుగారి జవాబు

మద్రాసు, జూలై, 6:—

డా॥ పి. సుబ్బరాయను, యన్. యస్. రామవాధర్, జనాబ్ అబ్దుల్‌సత్తార్‌గార్లు కలిసి వ్రాసిన జాబుకు తమిళనాడు కాంగ్రెసు సంఘాధ్యక్షులైన కె. కామరాజు నాడారుగారు వ్రాసిన జవాబులో ఈ క్రింది విధంగా తెలిపిరి:—

ఆచారప్రకారం కుత్బాశ్రమంలో జరిగిన తమిళనాడు వర్కింగుకమిటి తీర్మానములు పత్రికలకు పంపబడినవి. మీకు కొంచెం ఆలస్యంగా నోటీసులు పంపబడినవి. మీరు మరేదైన సంజాయిషీ ఇస్తే, వర్కింగు కమిటీ ఎదుట ఉంచుతాను. పత్రికావిలేఖరులు పంపినవాటిలో కొన్ని పొరపాట్లున్నవి. నిజమైన నకలును పత్రికలకు పంపినాను. గాంధ్రీకాంగ్రెసుసంఘ సామాన్యసమావేశపు క్రమశిక్షణచర్యల సంగతి చర్చించవలెనని మీరు సూచించారు. తమిళనాడు కాంగ్రెసు సంఘపు 20 వ రూలుప్రకారం అయివంటి వ్యవహారములను వర్కింగుకమిటీయే చూడవలెను. తమ కర్తవ్యమును వర్కింగుకమిటీవారు చేయకమానరు.

కాంగ్రెసు సంబంధించిన విషయంలో కాంగ్రెసుపక్ష శాసనసభ్యులను నడిపించుటకు వర్కింగుకమిటీకి అధికారంలేదని మీ రనడం వింతగానున్నది. శాసనసభలలో, స్థానికసంస్థలలో కాంగ్రెసుసభ్యులు కాంగ్రెసు నిర్ణయములకు వ్యతిరేకంగాకూడ వర్తించుటకు సంపూర్ణ స్వాతంత్ర్య ముండవలసినదని మీరు వాదించడం మరీ ఆశ్చర్యంగానున్నది. కాంగ్రెసు మంత్రివర్గాలు ఎట్లు అ. భా. కాంగ్రెసుసంఘానికి, పార్లమెంటుకులోబడి వర్తించిన సంగతి మీకు తెలుసు. మీ వైఖరిని బట్టియే కాంగ్రెసు నిర్ణయములకు విరుద్ధంగా కాంగ్రెసు క్రమశిక్షణకు భంగంగా మీరు కాంగ్రెసువాదులలో తిరుగుబాటు పురిగొల్పనున్నారని నిరూపితమవుచున్నది. మీరు కాంగ్రెసును మీపక్షంగా తిప్పుకొనుటకు యత్నించుటేగాక, హిందూ ముస్లిం ఐక్యతను పెంపొందించునది, జపాను దురాక్రమణము గట్టిగా ప్రతిఘటించునది అందులో ఏమీలేదని చెప్పి, కాంగ్రెసు కార్యక్రమం అనుసరించ గూడదని మీరు ప్రజలకు బోధించినారు. కాంగ్రెసు నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించుటకు ముందు మీరు మీ శాసనసభ్యత్వమునకు రాజీనామా యివ్వక, ప్రజలను తప్పుమార్గాన త్రిప్పుచున్నారు. కమిటీకి తమ అధికారాలను ఎట్లా వెలాయించవలెనో తెలుసు. శాసనసభలోని కాంగ్రెసు సభ్యులు, ముఖ్యంగా కాంగ్రెసు దేశానికి సంబంధించిన విషయములలో సరియైన కాంగ్రెసుఅధికారులకు లోబడి వర్తింపకతప్పదు.

ప్రతిష్టంభనపరిష్కారం

వైస్రాయి పూనుకోవలెను

లిబరల్ నాయకుల విజ్ఞప్తి

వైస్రాయిసంఘ విస్తరణ ఎవరినీ తృప్తిపరచలేదు

పూనా, జూలై 5:—

వైస్రాయికౌన్సిలును విస్తరింపజేస్తూ యిటీవల ప్రభుత్వం గావించిన ప్రకటన ఏ రాజకీయపక్షమును కూడా తృప్తిపరచలేదు. వైస్రాయిసంఘము భారతీయుల మయముగా చేయాలనియు, ఆ కార్యవర్గము క్యాబినెటు బాధ్యతకలిగి పనిచేయునట్టి అనధికారసంస్థగా నుండాలనియు తెలుపబడిన కోర్కెలు యింతవరకు తృప్తిపరచలేదు. గనుక ప్రస్తుత వైస్రాయి సంఘ విస్తరణ జాతీయప్రభుత్వమునకు ఏమాత్రం సరియైన ప్రత్యామ్నాయము కాజాలదు. జాతీయప్రభుత్వాధికారం లేనిది జాతీయ యుద్ధముఖము, వ్యవహారాలు సమర్థముగా సాగుట కష్టమని అఖిల భారతజాతీయ లిబరలు ఫెడరేషను అన్యక్షుడు సర్ విజయప్రసాదుసింగు రాయిగారు గోకలేహాలులో యీ దినం సాయంత్రం జరుపబడిన బహిరంగ సభలో మాట్లాడుతూ నుడివిరి. సర్ సురునాథ్ పరంజిపైగారు అధ్యక్షత వహించిరి. రాజకీయ ప్రతిష్టంభనపరిష్కారం చేయుటకు రాజీప్రయత్నం భారతీయులే మొదలు పెట్టాలని క్రిప్సు, అమెరికాగార్లు ఉభయులు పలుమారు గావించిన ప్రకటనలగూర్చి సర్. విజయప్రసాదుసింగుగారు అభిప్రాయం దెలుపుతూ, రాజీయత్నమునకు భారతీయులు మొదట పూనుకొనియడల యీ ప్రతిష్టంభన కాలనిర్ణయం లేకుండా ఎన్నిరోజులైనను సాగవలసినదేనా యని వారు ప్రశ్నిస్తూ అట్లు జరుగదని తనకు విశ్వాసమున్నట్లు దెలిపిరి.

దూరప్రాచ్యమున యుద్ధ స్థితివల్ల భారతదేశమునకు కూడా యుద్ధంచేరువ అయినదనియు మన మిత్రమండలి జపానును ధైర్యసాహసములతో అడ్డగించి పోరాడుతూ, మిడ్వేదీవులలోను, యితర చోట్లను బాగా దెబ్బతీయుటబట్టి శత్రువు ఇండియాపై యిప్పటివరకు బహుశా దండెత్తలేక పోయెననియు ఆకారణము నమ్మ నము నిర్ల క్ష్యముతో నుండకూడదనియు చెప్పిరి. జపానుగాని లేక జర్మనీగాని భారతదేశంపట్ల దెలుపుతున్న మిత్రభావాలను భారతీయులెన్నటికి విశ్వసింపరాదు. విదేశీయులు మన దేశంపై దండయాత్ర చేయుటానికి ఒప్పుకోడం చాలా హేయము.

గాంధిగారు తలపెట్టియుండే నూతనఉద్యమంకూడా భారతీయవ్యతకు తోడ్పడి, ప్రతిష్టంభన పరిష్కారానికి మనుటకు సహాయకారి యగుననియే తానాశించుచున్నట్లు చెప్పిరి. ప్రస్తుత ప్రతిష్టంభన తొలగించుటకు అన్ని పార్టీలవారి సభను సమావేశపరుచుటకు వైస్రాయిగారు యత్నించవలెననియు సర్ బి. పి. రాయిగారు కోరిరి.

శ్రీ జి. యల్. మెహతాగారి అభిప్రాయం

కలకత్తా, జూలై 6:—

వైస్రాయిసంఘ విస్తరణవల్ల యేమాత్రం కొత్త ప్రయోజనం చేకూరకపోవుటయేగాక, ఆశాభంగము మాత్రం కలిగెను. వైస్రాయి కార్యవర్గమును భారతీయులమయముగా చేయలేదు. నిజమైన అధికారం మార్చబడలేదు. పరిపాలనబాధ్యతలో సమానహక్కులు భారతీయులకు ఒప్పగింపబడలేదని శ్రీ జి. యల్. మెహతాగారు అభిప్రాయం దెలిపిరి.

ఎవరికీ సంతృప్తికలుగదు

న్యూఢిల్లీ, జూలై 6:—

వైస్రాయిసంఘవిస్తరణ ఎవరిని సంతృప్తిపరచదనియు, దానివల్ల ప్రభుత్వం బలహీనమయ్యే ఫలితమే బహుశా ఏర్పడవచ్చునని యు ఆవిధముగా ప్రభుత్వమును యీక్లిష్ట సమయమున బలహీనము చేయుట మంచిదికాదనియు సర్ అబ్దుల్ హాలీము గజ్నవిగారొక ప్రకటనలో అభిప్రాయం దెలిపిరి.

ఎం. ఆర్. వెంకట్రామను మరి 12 గురువిడుదలగుట

ఇంకను 70 మంది నిర్బంధమున నున్నారు

మదరాసు, జూలై 7:—

మదరాసు ప్రభుత్వమువారు యీ దినవ 9గురు కమ్యూనిస్టు (డిటెన్యూ) నిర్బంధితుల పైగల నిర్బంధపుటుత్తరువులు రద్దుచేసి విడుదలచేయ ఆజ్ఞాపించిరి:—ఎం. ఆర్. వెంకట్రామను, బి. శంకరరెడ్డి, జి. రాధాకృష్ణమూర్తి, ఎ. ఎస్. కృష్ణమూర్తి, ఎం. ఎస్. మణి, ఎస్. ఎం. రామయ్య, కె. సత్యనారాయణ, టి. కె. కోదండరామను, పండితురైగార్లు.

పాకిపోయిన యీ దినవారిపై గూడ నిర్బంధపుటుత్తరువులను తొలగించిరి:—ఆర్. సంతానం, జి. రాజేశ్వరరావు, ఎం. చంద్రశేఖరరావు, ముత్తయ్యగార్లు.

70 మంది యింకా నిర్బంధమునకున్నారు.

స్థానికవార్తలు

మదరాసు, జూలై 7:—

మదరాసులో బస్సు, ట్రామ్ చార్జీలు ఎక్కువ చేసినందుకు నిరసనం దెల్పుచు, తిరిగి ప్రాతలేట్లే ఉంచవలెనని కోరుచు నిన్న సాయంకాలం లక్ష్మీపురం యువజన సభయందు జరిగిన బహిరంగసభలో తీర్మానించబడెను. సభకు డి॥ బి॥ కె. ఎస్. రామస్వామిశాస్త్రిగారు అధ్యక్షత వహించిరి.

ఎ. ఆర్. పి. టెస్టు

మదరాసులో బుధవారం 8 వ తేదీ ఉదయం 9 గం. అన్నిబాకాలు ఊది పరిశోధించబడును. ముందుగా నిర్భయసూచన (2 నిముసాలు బాకే కేక వినబడును) అపుడు ప్రజలు ఎట్టి శ్రద్ధ తీసుకొనవలసిన అవసరం లేదు. ముందు ఆకేక లేకుండ, ఏడ్పుకేక వచ్చినచో నిజమగు ఎ. ఆర్. పి. హెచ్చరికగ నెంచవలెను.

మదరాసు సేవాసదను

బర్మా మలయాల నుండి వచ్చే అనాథ బాలికలకు మదరాసు సేవాసదనులో ఆశ్రయమివ్వటానికి ప్రతిబాలికకు రూ 5 వంతున నెలకు రూ 15 రూపాయిలు మించకుండా ప్రభుత్వమువారు యీ సేవాసదనకు విరాళము శాంక్షను చేసియున్నారు.

మోటారు ప్రమాదం

పుట్టమ్మాల్ అను 12 సం॥ బాలిక మిలిటరీ లారీక్రింద పడుటచే 5 వ తేదీ రాత్రి పేట ఆస్పత్రిలో చేరిరి. అచట "ఐరన్ లంగ్" చికిత్సనలన 1½ గంటలు బ్రతికి తరువాత చనిపోయింది.

కాంగ్రెసు కార్యసంఘ సభాప్రారంభం

కాంగ్రెసు మహాసభ ప్రతినిధుల ఎన్నికలు

"కాంగ్రెసు మహాసభ ప్రతినిధుల యెన్నికలు రెండేళ్లమంచి జరగడములేదు. ఈ సంవత్సరము అక్టోబరునెల 31 వ తేదీలోగా ప్రతినిధుల యెన్నికలు జరుగవలెను. కొత్త సభ్యులను ఆగస్టు నెల 31 వ తేదీవరకు మాత్రమే చేర్చుకోవలెను. ప్రతినిధుల యెన్నికలు పూర్తికాగానె రాష్ట్రములనుంచి భారత కాంగ్రెసు సంఘ సభ్యుల యెన్నికలు జరుగవలెను. ఒక్కొక్క రాష్ట్రములో ప్రతినిధులుగా యెన్నుకోబడినవారందరు ఆరాష్ట్రములో సమావేశమై ఆరాష్ట్రమునుంచి భారతకాంగ్రెసుసంఘమునకు యెన్నుకోబడవలసిన సభ్యులను యెన్నుకోవలెను. కొత్త రిజర్వరునుబట్టి మండలాలూకా గ్రామ కాంగ్రెసు సంఘముల సభ్యులను యెన్నుకొనుటకు రాష్ట్రీయ కాంగ్రెసుసంఘముల సభ్యులను యెన్నుకొనుటకు రాష్ట్రీయ కాంగ్రెసుసంఘములవారు ఏర్పాటు చెయ్యవలెను" అనే తీర్మానము నేడు కార్యసంఘసభలో ఆమోదించబడెను.

రక్తవిరాళము

నెహ్ర

చైనాయుద్ధ వార్షికము

—(౧)—

మార్షలు చాంగ్‌కైషేక్ ప్రబోధము

శత్రువులు త్వరలో కూలిపోయెదరు

నానాదేశప్రముఖుల సందేశములు

చుంకింగు, జూలై 6:—

చైనా-జపాను యుద్ధంయొక్క ఆరవ సంవత్సరం ప్రారంభమగు సందర్భమున చైనా ప్రజలకు మార్షలు చాంగ్‌కైషేక్ ఇచ్చిన సందేశమునందు తూర్పుఖండమునందలి ప్రధాన యుద్ధబాధ్యతను చైనా వహించునని తెలిపెను.

"వచ్చే కొద్దిమాసాలలో మన నిప్పటి కంటె అధ్వాన్నంగా పరాజయములను పొందవచ్చును. కాని ఇదంతా స్వల్పకాలము మాత్రమే. మన శత్రువుల అంత్యపతనము సమీపించుచున్నది యుద్ధపు దేశములు ఏమీ తంత్రం లేకుండా ఉన్నారని ఎవరును అనుకొనకూడదు. తూర్పుఖండమున ప్రధాన యుద్ధబాధ్యతను చైనా వహించును. యుద్ధపు టేడ్పుస్థితులవలెనే చైనాకూడ జపానును నలిపివేయు దీక్షతో నున్నది. బ్రిటను, సోవియట్లు ఇతరరంగములకు బాధ్యత వహించును. మన మిత్రదేశములు మనపట్ల చూపిన సానుభూతికి, చేసిన సహాయమునకు మనం కృతజ్ఞులము. కాని చైనీయులు తమకు తాము సహాయం చేసుకొని, తమ వీరమిత్రులకు తగిన అర్హత పొందవలెను" అని చాంగ్‌కైషేక్ ప్రబోధించెను.

చైనా కమిషనరు ప్రసంగము

న్యూఢిల్లీ, జూలై 6:—

ఇవాళరాత్రి రేడియోలో ఉపన్యసిస్తు ఇండియాలోని చైనీయకమిషనరు షెన్ ఎన్-యువా ఇట్లనెను:—

బర్మాలో మనమిత్రులు కష్టస్థితిలోనుండగా సమష్టిపక్షమున పోరాడుటకు గాను ఈ సంవత్సరము మేము లక్షమంది సైనికులను బర్మాకు పంపినాము. ఇప్పుడు శత్రువు మస్తులను పూర్తిగా ఒంటరిచేయుటకు చెకియాంగ కియాంగ్సీలో యుద్ధం సాగిస్తున్నాడు. కాని అక్కడను ఇతరచోట్లవలెనే మా సేనలు చురుకుగా వైర్యంగా సిద్ధంగానున్నవి. శత్రువుపై దెబ్బతీయడానికి ఇదేసమయము. అందుకు చైనా దగ్గరగానున్నది. చైనా సైనికులకయినై లేదుస్టేట్లు మొత్తం యుద్ధసామగ్రి ఉత్పత్తిలో నూటికి 10 వంతు ఇవ్వండి. వారు 100 కి 100 వంతున నిపుణత్వం చూపిస్తారు, అని ఇటీవల మార్షలు చాంగ్‌కైషేక్ గారన్నారు. అది అతిశయోక్తికాదు. చైనా వీరులకు కావలసిన ఆయుధములనిచ్చి ఈ ప్రపంచయుద్ధంలో వారు తమశక్తి చూపించునవకాశమిచ్చుటకు సిద్ధమయిది తరుణము.

చైనా ఆశయము

చుంకింగు, జూలై 6:—

చైనా విజయమును సాధించినప్పుడు ముక్కలా సంఘటన తర్వాత గోల్పోయిన తన రాజ్యాన్ని తిరిగి సంపాదించుకొనుటకేగాక, 1894 సంలోపు చైనా-జపాను యుద్ధపూర్వపు హోదాను తిరిగి పొంద నుద్దేశించియున్నది. జపానును పూర్తిగా నిరాయుధ మొనర్చవలెననికూడ చైనా కోరును, అని లెజిస్లేటివు బోర్డు అధ్యక్షుడైన డాక్టరు సన్ ఫో ఇవాళ ఇక్కడ తెలిపెను.

ఆస్ట్రేలియాప్రధాని ప్రశంస

కాన్బెరా, జూలై 6:—

జపానుపై అయిదు సంవత్సరాలు చైనా యుద్ధం చేయుటను గురించి ఆస్ట్రేలియా ప్రధాని కర్టిను గారు ప్రశంసించుచూ ఇట్లన్నారు:—

"వచ్చే కొద్దిమాసాలలో మన నిప్పటి కంటె అధ్వాన్నంగా పరాజయములను పొందవచ్చును. కాని ఇదంతా స్వల్పకాలము మాత్రమే. మన శత్రువుల అంత్యపతనము సమీపించుచున్నది యుద్ధపు దేశములు ఏమీ తంత్రం లేకుండా ఉన్నారని ఎవరును అనుకొనకూడదు. తూర్పుఖండమున ప్రధాన యుద్ధబాధ్యతను చైనా వహించును. యుద్ధపు టేడ్పుస్థితులవలెనే చైనా కూడ జపానును నలిపివేయు దీక్షతో నున్నది. బ్రిటను, సోవియట్లు ఇతరరంగములకు బాధ్యత వహించును. మన మిత్రదేశములు మనపట్ల చూపిన సానుభూతికి, చేసిన సహాయమునకు మనం కృతజ్ఞులము. కాని చైనీయులు తమకు తాము సహాయం చేసుకొని, తమ వీరమిత్రులకు తగిన అర్హత పొందవలెను" అని చాంగ్‌కైషేక్ ప్రబోధించెను.

మహాసూర్యావర్తి
పైత్యరోగాలకు మంచిది
తు॥ 1-కి రు. 5.
ఆర్ణరసాయనశాల, ముక్త్యాల.

ఇహ్వాంగును తిరిగి పట్టుకొనుట

కియాంగ్సీలో చైనీయవిజయం

మరొక పట్టణమును కూడ ఆక్రమించిరి

చుంకింగు, జూలై 5:—

కియాంగ్సీరాష్ట్రపు ముఖ్యపట్టణమైన నాంచాంగును 75 మైళ్ళ ఆగ్నేయమున నున్న ఇహ్వాంగును జపానువారు బుధవారం నాడు ఆక్రమించిరి. ఆ మరుసటిదినమున చైనీయ సేనలు బదులుదాడి జరిపి, ఆ పట్టణమును తిరిగి పట్టుకొనెను. శత్రువు జంగ్జెను, నాంచెంగువైపు పారిపోయెను.

నాంచెంగు దక్షిణమున కాంటనులోయలో చైనీయులు సాంకియాంగోను కూడ తిరిగి పట్టుకొనిరి. ఆ నగరదగ్గర రెండు ఆయువుపట్టు స్థలములపై జపానీయులు బదులుదాడి జరుపయత్నించిరి. కాని అది భగ్నమొనర్పబడెను.

ప్రశంసించుచూ ఇట్లన్నారు:—

చైనుబిడ్డ అయిన చాంగ్‌కైషేక్ తన ప్రజలను బాంబింగులు, హత్యలు, ఆకలి, స్త్రీహింస మొదలగు అగ్నిపరీక్షలను గట్టెక్కునట్లు నడిపినాడు. చైనావారింకా పోరాడుచున్నారు. చైనా ప్రతిఘటనవల్ల చైనావారును, ఇతర స్వతంత్రప్రజలును మున్ముందు స్వేచ్ఛ ననుభవించుచు, శత్రుభీతిలేకుండా జీవించునట్లు చేయుటకు మనినిశ్చయము దృఢతమమగుచున్నది.

చైనా కాన్సలు సందేశము

కలకత్తా, జూలై 6:—

ఈ చైనాప్రతిఘటన పంచమవార్షికము నాడు మా దేశానికై ప్రాణాలర్పించిన దేశభక్తులకేగాక, మానవ స్వాతంత్ర్యంకొరకు తమప్రాణాలను అర్పించిన అందరిని స్మరించి గౌరవించుచున్నాము.

యుద్ధమున విజయము సాధించుటకు ఈ 6 వ సంవత్సరంలో మా పట్టుదల ద్విగుణీకృతమైనది కాని విజయసాధన మిత్రమండలి కృషిపైని, అన్నిదేశాల ఉత్పత్తి సహజసంపద సరిగా పంచుటపైన ఆధారపడియుండును. గత 8 సంవత్సరములుగా అక్టోబరు 10 మా జాతీయదినముగా నుండినది. కాగా గత పదు సంవత్సరాలలో 7 వ జూలై మరింత ప్రధానమైనది. చైనా జాతీయపునర్నిర్మాణమునకు, పునరుజ్జీవనమునకు గల సమస్త ఆటంకములను బాటుటకు దీక్షపూనిన దినమది.

సర్ ఆర్. యస్. రీడ్‌గారి సందేశం

ఇండియా ప్రభుత్వమున చైనా సంబంధాధికారి అయిన సర్ ఆర్. యస్. రీడ్ గారు చైనాకాన్సలు జెనరలుకుపంపిన సందేశంలో ఇట్లున్నది:—

దూరప్రాచ్యమున మొదటిపరాజయముల వల్లకలిగిన అనుకూలస్థితి క్రమంగా బాగా పంచబడుచున్నది. జపానువిజయ తరంగము అనేకవారాలనుండి ఆగినది. త్వరలో చైనకు తగ్గిపోగలదు. మనంకలసి శత్రుదండులను చైనకునెట్టి చైనాకుమళ్ళీ సరహద్దులు బాగా చేరునట్లుచూచి ఓడిపోవుశత్రువును ఆదేశంలోనే దెబ్బతీయుకాలం రాగలదనుచు ఎదురుచూడవచ్చును. చైనావారు అయిదుసంవత్సరాలు దిట్టంగా శత్రువున ప్రతిఘటించుచున్నందుకు మేము చాలా గర్వించుచున్నాము.

న్యూఢిల్లీ జూలై 6:—

చుంకింగులోని చైనీయబౌద్ధసంఘాధ్యక్షుడైన రెవరెండు అబట్ కై-హుసూగారి వద్దనుండి ఈ క్రింది తంతి వచ్చినది:—గాంధి, నెహ్రూ, శిన్హా, అజాదు, హిందూమహాసభ, సిక్కు, క్రిస్టియను నాయకులకు:—మా ప్రతిఘటన సమరం యొక్క ఈ పంచమ వార్షికమున అవకాశంచేసుకొని, మీ అందరిపట్ల నాకు గల హృదయపూర్వక గౌరవమును తెలుపగోరుచున్నాను. చైనా తన స్వాతంత్ర్య, స్వేచ్ఛలకును, అంతర్జాతీయ న్యాయ ధర్మములకుగూడ పోరాడుచున్నది. ఆఖరున తనకు విజయంకలుగు నని నమ్మియున్నది తన మిత్రదేశములతోకలసి యుద్ధంలో గెలుచుటకు పూర్తి యత్నములు చేయుచున్నది.

ఈజిప్టు యుద్ధము

(1-వ పేజి తరువాయి)

రంగములో శత్రువుకు కలిగించిన నష్టము పాక్షికము. ఒకమారు శత్రుటాంకుల సమూహమును వెనకకు తరిమివేసిరి. తరుసదాడి సలుపుచున్న బ్రిటిషుపక్షము నేనకు వత్రాసిగా నున్నవి, దక్షిణాఫ్రికా ఫిరంగిసైనికదళములును, న్యూజీలాండు ఫిరంగి సైనికదళములును, 40 శత్రుటాంకులు మీదపడవచ్చుచుండగా దగ్గరకు వచ్చునవరకు ఊరకొని కొండప్రదేశముమీదకు వచ్చినతర్వాత ఈ సైనికులు ఫిరంగులు పారుపెట్టిరి. ఆ ఫిరంగులు ప్రేలిన ధాటికి ఎడారియిసుక పైకిలేచి గాలిదుమారమువలె నండెను. కొన్నిటాంకులు నాశనమైనతర్వాత మిగత శత్రుటాంకులు అమితవేగముతో పారిపోయెను. ఇటువంటి వీరరసోద్భేదకమగు సంఘటనలు ప్రతిరోజూ ఎన్నో జరుగుచున్నవి.

మిత్రమండలిఫిరంగులు ఒక్కనిమిషమైనను శత్రువును విశ్రమించ నిచ్చుటలేదు.

పోరాటము జరుగుచున్నచోటు

మొన్నటవలెనే నిన్నకూడా అలమీనుకు దక్షిణమునను పడమరను పోరాటము జరిగెను. బ్రిటిషువారికి పట్టుపడినట్లు తెలుపబడిన ముఖ్యమగుస్థలము అలమీనుకు దక్షిణమున బ్రిటిషు సైన్యముయొక్క పార్శ్వభాగమునకు సమీపమునున్నది.

జర్మనులు వెనుకకుపోవుట

అలమీనుకు సూటిగా దక్షిణమునున్న స్థలములను వదలి జర్మనుసేనలు ఆ స్థలమునకు కొంచెము పడమరగా వెనుకకు పోయెను. మొన్నటివరకు బ్రిటిషువారిపై దెబ్బకొట్టుటకు జర్మనులు శక్తులైయుండిరి. ఇప్పుడు జర్మనులపై దెబ్బకొట్టుటకు బ్రిటిషువారు శక్తిగలిగియున్నారు. పరిస్థితులు తల్లక్రిందైనవి.

భయమతీరినది-అన్నాలిస్టు వ్యాఖ్యానము

అన్నాలిస్టు ఈజిప్టు యుద్ధపరిస్థితి ఇట్లు వివరించెను:—

"ఇప్పుడు బాగా ఆశకు ఎడము కనుపించుచున్నది. జర్మనుపురోగమనము ఆగిపోవుట జర్మనులు కొంచెము వెనుకకు నడచుట, ఇవి మాత్రమేకాక ఆశ కవకాశమొసగు అంశములు మరికొన్ని కలవు:—

జర్మనుటాంకు లనేకము నష్టమైనవి. క్రొత్త టాంకులు అతిదూరమునుండి రావలెను. అలమీనుకు దక్షిణమున పడమరనుండి తూర్పుగాపోవు కొంతప్రదేశమును, మరియొక ముఖ్యస్థలమును బ్రిటిషువారి స్వాధీనమైనట్లు సేనువచ్చిన వార్తలలో కలదు మరికొన్ని ముఖ్యస్థలములనుగూడ ఈరీతిగానే జర్మను లిచ్చుట కోల్పోవవలసివచ్చును. అదికాక జర్మనులకన్న బ్రిటిషువారికి ఎక్కువ విమానము లున్నవి."

బ్రిటిషు విమానదాడులు

బ్రిటిషుప్రకటన:—

"బ్రిటిషు విమానములు టోబ్రూకుపైనను మెర్సామత్రూలో శత్రునావలపైనను దెబ్బతీసినవి. అలమీను యుద్ధరంగంలో శత్రుటాంకు శకటములపైనను సేనలపైనను బాంబులు కురిపించెను. 8 శత్రువిమానములు హతమైనవి.

ఎల్‌డాబాలో శత్రువిమానములు దిగుచోటు ధ్వంసమయ్యెను. ఆరువిమానములు కూలి తిరిగిరాలేదు.

యుద్ధంలో అమెరికనులు పాల్గొనుట

వాషింగ్టను, జూలై 6:—

అమెరికనులచేత తయారుకాబడి అమెరికనుల చేత నడుపబడుచున్న టాంకులు ఈజిప్టు యుద్ధములో జార్లెసు స్టెల్లింగుగారి నాయకత్వమున వాల్డాని రెండురోజులలో అనేక జర్మను టాంకులను నాశనమొనరించినట్లు అమెరికా సంయుక్తరాష్ట్రప్రభుత్వ యుద్ధశాఖవారు ప్రకటన వెలువరిచిరి.

స్విట్జర్లాండు ఆశ్చర్యము

జ్యూరిచ్, జూలై 6:—

బ్రిటిషుసర్వసేనానియగు ఆషిన్‌లెక్ గారు నివర్తనిమిషమున జోక్యము కలిగించుగాన జర్మనులను నిలువరింపగలుగుట స్విట్జర్లాండు అధికారులకు ఆశ్చర్యము కలిగించినది. "ఇంతవరకు ఇసుకసేలగనుక జర్మను టాంకులు పని చేసెను. పైలు నదిడెల్టాప్రాంతము జలమయము. కనుక అచ్చట జర్మను టాంకులు మునుగుపోజాలవు." అని పెలిగ్రాఫుపత్రిక వ్రాసెను.

బ్రిటిషు అమెరికను టాంకులు యుద్ధములో బాగా అక్కరకు వచ్చుచున్నవని స్విట్జర్లాండు ప్రభుత్వముగారు వెలువరచు పత్రిక వ్రాసెను.

జర్మనులు అశక్తతను ఒప్పుకొనుట

స్టాకుహోం, జూలై 6:—

బంపడక్కు అలమీను ప్రాంతంలో బ్రిటిషుసేనలను జర్మనులు భేదింపగలుగలేదనియు, యుద్ధము చాలా ముమ్మరముగా జరుగుచున్నదనియు బ్రిటిషు ప్రతిఘటనము చాలా ఎక్కువగానున్నదనియు జర్మను సైనికాధికారు లొప్పుకొనిరి.

రష్యా యుద్ధము

(1-వ పేజి తరువాయి)

డాన్‌నదికి తూర్పున నున్నవి. జర్మనులు డాన్‌నదిని వశపరచుకొనుచో చాల ముఖ్యమైన ఈ రైలుమార్గము రష్యనులు చేతులనుండి తొలగుట మాత్రమేగాక, సైబీరియకున్న ఖార్కాఫ్-రాస్టాఫ్‌ల మధ్యనున్న రష్యను సేనలకు అపాయముగూడ సంభవించును. కాకససుమీదికి వెళ్లుటకు జర్మనులు రెండు వైపులనుండి ప్రయత్నము గావింపనున్నారు. ఇందులో మొదటిది డాన్‌నదిని వశపరుచుకొనుట. రెండవది క్రిమియాగుండా బిరుదుచేయుట. క్రిమియాగుండా జరుపుపోటు ముఖ్యముగ విమానపోటై యుండును. వెనుకనుండి మార్షల్ టిమెషెంకోసేనల మీదికి బయలు, వాగ్గావైపు ఆతని తరుముట యీ పోటు ఉద్దేశ్యమైయుండును.

కురుస్కు ప్రాంతమున జర్మనుల ఒత్తిడి

మాస్కో, జూలై 6:—

కురుస్కునుండి కుపియాన్సుకు వరకుగల 160 మైళ్ల రంగములో ఖిలిగకులు చాల క్లిష్టముగానున్నవి. ఈ ప్రాంతమున 24 గంటలనుండి జర్మనులు చాల ఒత్తిడి చేయుచున్నారు. బయల్‌గొరొడ్ రంగములో జర్మనులపోట్లు చాల భీకరముగా నుండెను. ఈశాన్యముగా చొచ్చుకొనిపోవుటకు జర్మనులు ప్రయత్నించుచున్నారు ఇచ్చట రష్యనులు అపరిమిత నష్టముతో, ఒక రష్యాపటాలము ఆక్రమించుకొని యుండెడి స్థానరములనుండ భేదించుకొని వెళ్లగలిగిరి. బయల్‌గొరొడ్ ప్రాంతమున రష్యా సైనికులును, టాంకులును తిరుగుదాడులుచేసి నాజీలను వెనుకకు తరుమగలిగిరి. యుద్ధభూమిపై చాలశవములను వదలి జర్మనులు వెనుకకుపోయిరి. 6 జర్మను టాంకులు నాశమయ్యెను. కురుస్కురంగములో గూడ పోరాటము నిరంతరముగా జరిగినది. ఈ రంగములో రష్యనులు వెనుకకు తగ్గిరని యిదివరకు ప్రకటింపబడెను. ఈ ప్రాంతమున రష్యావా రెంతవరకు వెనుకకు తగ్గిరో తెలుపలేదు. ఇది చాల ముఖ్యప్రదేశము. మాస్కో-రాస్టాఫ్ రైల్వేమార్గ భాగమున నున్న వరోనెజ్ రైల్వేజంక్షను యిచ్చటి సేనలచే రక్షింపబడుచున్నది.

రష్యా విమానదళముల ప్రతాపము

మాస్కో, జూలై 6:—

అర్ధరాత్రి సమయమున సోవియటు అధికారు లిక్రింది ప్రకటన గావించిరి:—

కురుస్కు, ఖార్కాఫ్ రంగములలో సోవియటు విమానదళము చాల బాగుగా పనిచేయుచున్నది. జూలై 5 తేదీన మనవిమానములు 70 జర్మను టాంకులను, సైనికులకోసు యుద్ధసామగ్రికోసు నిండిన 80 లారీలను, 45 మందుగుండువాగనులను, రెండు రైళ్లను, నాశముచేసెను. ఒక పదాతిదళమును, రెండు ఆశ్వికదళములను అవి కొంతవరకు నాశముచేసెను.

కాలినిన్ రంగములో రష్యావారిపోట్లు

లండన్, జూలై 7:—

మాస్కోరేడియో ఈ క్రిందివిధముగా ప్రకటించెను:—కాలినిన్ రంగములో బలీయమగు శత్రుదాడులను మరలించి, జనరల్ ఖార్కాఫ్ సేనలు 4 గ్రామములను పట్టుకొని, 14 టాంకులను నాశముచేసిరి. ఒకయుద్ధములో రష్యావారు మూడుజర్మను పదాతిదళములను నామరూపములు లేకుండా చేసెను మరియొక యుద్ధములో 300 జర్మన్ సైనికులు నాశనమైరి. సోవియటు అర్ధరాత్రి ప్రకటనలో ఈక్రిందివిధముగా కలదు:—

శత్రుపదాతిదళములు టాంకులసహాయముతోను, కవచిత మోటార్ల సహాయముతోను మసరక్షణ శ్రేణులపై దాడులు గావించెను, రోజంతయు భీకరమైన యుద్ధములు జరిగెను. శత్రుపక్షమున 500 మంది చనిపోయిరి. 7 టాంకులు, 5 కవచిత మోటార్లు నాశనమయ్యెను.

వాల్‌పాన్స్కు రంగము

లండన్, జూలై 7:—

ఖార్కాఫ్ ఈశాన్యమున 25 మైళ్ళ దూరములో నున్న వాల్‌పాన్స్కు రంగములో భీకరమగు యుద్ధములు జరిగెను. జర్మనులకు 200 టాంకులు నష్టమయ్యెను. సోవియటు స్థావరములను జర్మనులు భేదింపగలిగిరి. గాని తరువాత రష్యావారు ప్రక్కవాటుగా గొప్పదాడులు గావించి జర్మనులను వెనుకకు పారదోలిరి. కొద్దికాలము క్రింపట పట్టుకొనియుండిన ఒక జనావాసమును జర్మనులు వదలిపెట్టిపోవలసినవారైరి. భూమిమీద యుద్ధముజరుగుచున్న సమయమున గొప్ప జర్మనవిమానదళములతో రష్యా విమానదళములు యుద్ధముచేసెను.

శత్రువులఫిరంగి బ్యాటరీని కనిపెట్టిరి

లండను, జూలై 6:—

మాగముసుండి లెనిన్‌గ్రాడుపై క్రమము తప్పకుండ ఫిరంగులు కాల్పుచుండిన ఒక బ్యాటరీని ఆఖరుకు రష్యావారు కనిపెట్టగలిగిరి. రష్యావారిఫిరంగులు దానిపై దాడి చేయబడెను. సైన్ బాంబర్లుగూడ దానిమీదికి వెళ్లి బాంబులు వేసెను. బ్యాటరీలోనున్న 6 ఫిరంగులుమొండుకుపనికిరాకుండబోయెను.

మిలిటరీకి సప్లయి కావలెనవి

గ్రామాధికారుల మోసగించుట

ముద్దాయిలకు శిక్షలు

(స్వకీయవిలేఖరి)

బాపట్ల, జూలై 6:—

ఒంగోలు జాయింటు మాజిస్ట్రేటు శ్రీ కె. కె. దాసుగారు ఐ. సి. యస్. కోనంకి కాపురస్తులు బిన్ని అనువానిని, మరొక క్రైస్తవుని 2 సం॥ 6 నెలలు కఠినశిక్షకు విధించిరి పై యిరువురును ఐ. పి. సి. 419, 420 క్రింద చార్జిచేసి శిక్షవిధింపబడిరి బిన్ని అనునతడు 692 రిజర్వు కానిస్టేబులుగను, రెండవవాడు మిలిటరీలోనుండి తప్పించుకొని పారిపోయిరాగా పై 692 నెంబరు కానిస్టేబులుచేత అరెస్టు కాబడినవాడుగను వేషములు వేసుకొని వ్యవహరించుచూ, బాపట్లతాలూకాలో 5 గ్రామములలో తిరిగి గ్రామాధికారులతో తెనాలి కి. కై. యస్. పి. నీలమడ బంగ్లాలో క్యాంపుచేయ నున్నారనియు, మిలిటరీ కొమ్మనూరు కాల్వగుండా పోవుచున్నందున వారికి, రిసర్వుపార్టీకి భోజనాదిసప్లయిలనిమిత్తం చందాలను వసూలుచేయవలసినదిగా రిజర్వుకమాండరు సుఖాల్ ఖాల్ చెప్పినట్లు వారిచే వ్రాయబడినవని కొన్ని పత్రరములను గ్రామాధికారులకు చూపి, వారిని నమ్మించి, మోసముచేసి రూ. 56-0-0 వసూలుచేసిరి.

క్రైస్తవిన్ని తప్పు చేసినట్లు ఒప్పుకొనెను, రెండవవాడు నిర్దోషినని చెప్పెను. జాయింటు మాజిస్ట్రేటుగారు ప్రత్యేకవిధముగా వారికి శిక్ష విధించిరి.

ప్రాసిక్యూషన్ తరపున శ్రీ భట్టిప్రోలు మాణిక్యరావుగారు, ఒంగోలు అసిస్టెంటు పబ్లికు ప్రాసిక్యూటరుగారు వాదించిరి.

సాంబమూర్తిగారి ప్రత్యుత్తరం

(1 వ పేజి తరువాయి)

అధికారముప్రకారము చర్యజరుపుట రాజకీయముగాను రాజ్యాంగవిధానము ప్రకారమును కూడా చాలా ముఖ్యమైనదే గనక యిది వుచిత మేనా అని మీ సంఘంవారాలోచించవలెనని నేను కోరాను. అసెంబ్లీ అధ్యక్షుడు కాంగ్రెసులో పావలాసభ్యుడుగా వున్నప్పటికీ రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘము వారి సలహాప్రకారము అసెంబ్లీ అధ్యక్షుని యిటువంటి బెదరింపులకు గురిచేయదగునా? ఇది వుచితమేనా? అనే విషయములను గురించి ఆలోచించకుండా వుండడానికి వీల్లేదు. గనుక యీ విషయములో నిర్ధారణగా ఒక నిర్ణయమును చేయవలెనని కోరుతూ నే నీ విషయమును భారతకాంగ్రెసు కార్యసంఘమువారికి తెలియజేశాను ఇది దేశమున కంతటికీ కూడా సంబంధించిన ముఖ్యతమమైన విషయము గనుక దీనిని భారతకాంగ్రెసు అధ్యక్షుడే పరిష్కరించవలెనని నే నిప్పుడుకూడా నమ్ముతూనే వున్నాను.

ఆంధ్రరాష్ట్రసంఘంవారు వ్యక్తిపరంగా నా విషయమునుగురించి ఆలోచించి వకర్తవ్యమును చేయుటకు నాకేవిధమైన అభ్యంతరములేదు. సి. రాజగోపాలాచారిగారు ప్రచార సంచారము చేసినప్పుడు నేను కూడా సి. ఆర్ గారితో వెళ్లానని నామీద నిందమోపబడెను. దీనికి సంబంధించిన సంగతు లన్నీ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు ప్రకాశంగారికి పూర్తిగా తెలిసివున్నాయి.

ఇండియాలో స్వాతంత్ర్యముగల రిపబ్లికు యేర్పడినపుడు దానిలోచేరే ప్రతిరాష్ట్రమునకు వుండవలసిన ప్రధానసూత్రములను గురించి నా అభిప్రాయములను నేను మొదటినుంచీ చెబుతూనేవున్నాను. ఇవి అందరికి తెలిసేవున్నాయి. సి. ఆర్. గారితో నేను వెళ్లినపుడుకూడా సభలలో యీ అభిప్రాయములనే నా వుపన్యాసములలో నేను వెల్లడించాను. ఇది కొత్త విషయముకాదు. దీనిమిత్తము నామీద చర్యజరుపుటకు ఆధారములేవీలేవు. ఇటువంటి అభిప్రాయముతోనే నేను సి. ఆర్. గారితోకలసి సంచారము చేశాను గనక అది తప్పకుండా సరియైనదే.

రాకపోకలు

మదరాసు, జూలై 7:—

టి. ప్రకాశంగారు నిన్నరాత్రి తెనాలికి పోయిరి.

అడ్వైజరు సర్ జార్జి బోగుగారు ఉదకమండలంనుండి నేడుదయం వచ్చి ఛార్జీ పుచ్చుకున్నారు.

పి. కోటి. రామారెడ్డిగారు (వ్యవసాయశాఖ డైరెక్టరు) నేడుదయం కోయంబతూరునుండి వచ్చిరి.

నిన్న రాత్రి పేనను బ్రిడ్జిదగ్గర రైల్వేలైనుపై ఒక శవం కనబడింది. రైలు డ్రైవరు రైలు నిలిపి, దాన్ని క్రోవలోనుండి తొలగించి, పోలీసుకి రిపోర్టు చేసెను.

LACTOPEPTINE

లాక్టోపెప్టిన్ అజీర్ణమును అంతమొందించును



ప్రజలు అనుభవించు బాధలకు పదిలో తొమ్మిదివంతు అజీర్ణమే కారణము. మీరు సాధారణముగా భుజించు ఆహారములో మీకు ఆరోగ్యమును, పుష్టినియిచ్చు పదార్థము యుండవలెను. ఆ యాహారము మీకు కడుపులో మంట గలుగజేసి, వాయువుచేత కడుపు ఉబ్బిన మీ రెల్లు ఆరోగ్యవంతులుగా నుందురు? లాక్టోపెప్టిన్ సేవించిన ఈబాధలనుండి అతిశీఘ్రలో విముక్తులగుదురు. లాక్టోపెప్టిన్ ఆహారము సహజరీతిపలె జీర్ణమగునట్లు చేయును.

లాక్టోపెప్టిన్‌లోని సహజగుణ మిదియే. సహజరీతిపలె ఆహారము జీర్ణమగును. సహజముగా జీర్ణమగునట్లు పదార్థములు అవసరమే, అపదార్థములు దీనిలో నున్నవి. మీ భోజనానంతరము దీనిని సేవించి పరీక్షించి చూడుము. ఎట్టిబాధగాని, కష్టముగాని లేకుండ ఉల్లాసముతో నుందురు. మీకు మీపిన్నగుణమునకు ఓరిమే ఆశ్చర్యపడుదురు. లాక్టోపెప్టిన్ మీరు నివములుగా అధించును. చిళ్లలు, పొడి, ద్రవము. అందరు కిరుస్టువద్ద, అన్నిబ్రాండ్లలో అమ్మబడును.



జనపనార పనివారు:—అటు చూడు! ఎవడతడు?
ఉక్కు ప్రతినిధి:—నేను ఉక్కు పరిశ్రమ ప్రతినిధిని. మీకు మిత్రుడను. మీరు పనిచేయుచున్న పరిశ్రమలలోని అన్ని యంత్రములలోను నేనే యున్నాను. మీరు ఏకుల నందించుచున్న గొట్టము ఉక్కుతో చేయబడినది. అంతే గాక, రోలర్లు, పాఫెనర్లు, బ్రేకింగ్, ఫినిషింగ్, క్రెస్ అప్ యంత్రములు, రోలింగ్ అండ్ స్పిన్నింగ్ ఫ్రేములు, కాలెండర్లు—అన్ని ఉక్కుతోనే చేయబడినవి.
మీరు, మీ పరిశ్రమలలో ఉక్కుతో యెట్టి సన్నిహిత సంబంధము కల్గియున్నారో తెలిసినది. ఔనా?

TATA AND SCOB

తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్, & ది స్టీల్ కార్పొరేషన్ ఆఫ్ బెంగాల్ లిమిటెడ్ వారిచే ప్రకటింపబడినది.

రానున్న ప్రమాదముల గురించి, నేడు దేశమంతయు అప్రమత్తతతో నున్నది. అవసరమగు జాగ్రతలు తీసుకొనబడు చున్నవి. మీప్రాణమును, మీకుటుంబమును రక్షించుకొనుటకు తగుజాగ్రతలు తీసుకొనుచున్నారా?

అత్యవసర వేళలో మీరు ఎవ్రెడి బ్యాటరీలు అమర్చబడిన ఒక ఎవ్రెడి ఫ్లాష్‌లైటుపై నాధారపడియుండవచ్చును. యెప్పుడూ ఒక ఎవ్రెడి బ్యాటరీల సెట్టును దగ్గిరుంచుకొని సిద్ధముగానుండుడు!

Buy DEFENCE SAVINGS CERTIFICATES
MAKE INDIA STRONG
EVEREADY
TRADE-MARK
FLASHLIGHTS, BATTERIES & BULBS
N.122
అవిదీర్ఘకాలమువనినిచ్చును

దీనిని చదివి మాకు తోడ్పడుడు
మీకు మేము తోడ్పడుదుము

రవాణాచేయుటకు యీ రైల్వేకు అప్పగించు సామాను లన్నిటిమీద ప్రతి పార్శిలుకు పూర్తి అడ్రసు వ్రాయుడు. అట్లు చేయనిచో, యిక ముందు సరిగా అడ్రసు వ్రాయని ప్యాకేజి లన్నియు తప్పనిసరిగా తిరస్కరింపవలసివచ్చును.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

టెండరు నోటీసు

గుంటూరు మునిసిపాలిటీ

దిగువ తెల్పిన రోడ్లకు యితర మరమ్మత్తులు చేసి, సిమెంటు కాంక్రీటు వేయుటకుగాను 16-7-1942 వ తేదీ సాయంత్రము 4 గంటలవరకు, క్రింద సంతకము చేసినవారిచే సీల్డుకవరులలో టెండర్లు తీసుకొనబడును. సదరు టెండర్లు నిర్ణీతఫారములలో పంపవలెను.

(1) మెయిన్ బజారు రోడ్డునకు సిమెంటు కాంక్రీటు వేయుటకు... టెండరు డిపాజిట్టు రూ. 625.

(2) 1942-43 సం॥మునకు టి.యస్. టి. రోడ్డు మెయింటెనెన్సుకు... టెండరు డిపాజిట్టు రూ. 90.

ఇతర వివరములకు రు 2/-లున్నూ టెండరు ఫారమునకు రు 1/-న్నీ మునిసిపాలిటీ ఇంజనీరుగారివద్ద చెల్లించి పొందవచ్చును.

మునిసిపల్ ఆఫీసు, గుంటూరు. 3-7-42 } (సం) కె. రామకృష్ణయ్య చైర్మన్, కమీషనరు.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు: ఏలూరు.
శాస్త్రోక్తమైన, గుణవంతములయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.
కీటలాగు ఉచితము.

ఘనసార చందిని
శిరోరోగమునకు వజ్రాయుధము. ఎరుపు, తెలుపు, పసిమి మొదలగు అంటు శిరోరోగములను స్త్రీల కనుమువ్యాధులను ఖండించును. సీసా 1-కి రు. 1-4-0 పోస్టేజి. ప్రత్యేకం. అనుపానమునకు చందినిఅత్తరు సీసా రు 0-8-0
పి. శి. వి. అండు కంపెని, ఆయుర్వేదసమాజం పెరిదేపి, నెల్లూరుజిల్లా.
నెం. 8.

చర్మవ్యాధులు
తామర, పుళ్లు, దురదలు, కురుపులు, గాట్లు, గాయములు, గోకుడు పుళ్లు మొదలగు చర్మవ్యాధులన్నియు
జర్మెక్స్
వాడినచో మానిపోవును.
క్రిమిసంహారకమయిన అంజనము.

లిటిల్సు ఓరియంటల్ బాం అండ్ ఫార్మక్యూటికల్సు లిమిటెడ్.
పోస్టుబాక్సు 67, మద్రాసు.
నెం. 2

వార్ధాకు బి. జి. ఖేరుగారి రాక

గ్రామసేవక విద్యాలయ ప్రారంభము

(మా స్వకీయవిలేఖరి)

వార్ధా, జూలై 4:—

మాజీ బొంబాయి ప్రధాని బి. జి. ఖేరుగారు మొన్న వార్ధాకువచ్చి, నిర్మాణ కార్యక్రమమును గూర్చి, గ్రామ ఆర్థిక స్వయంసంపూర్ణతి గూర్చియు, గాంధీజీతో సంప్రతించిరి. గాంధీజీ, వినోబా అఖిలభారత-గ్రామోద్యోగ సంఘపు, మహారాష్ట్ర ప్రచారకునిగా యుండెమరికోరిరి. వీరు, దానికి అంగీకరించి సంఘ కార్యదర్శి శ్రీ కుమారప్పగారితో చాలసేపు సంప్రతించిరి.

అఖిలభారత గ్రామసేవక విద్యాలయము

అఖిలభారత గ్రామ సేవక విద్యాలయపు క్రొత్తతరగతులు 1 వ తారీఖునుండి ప్రారంభమాయెను. 'వినీత' కోర్సునకు 53 విద్యార్థులు తీర్చుకొనబడిరి. మధ్యరాష్ట్ర ప్రభుత్వమువారు 15 గురు విద్యార్థులను శిక్షణకు పంపిరి. ఆంధ్ర, వంగ, బీహారు, బొంబాయి, గుజరాతు, కర్నాటక, మైసూరు, హైదరాబాదు, పంజాబు తదితర ప్రాంతములనుండి విద్యార్థులు వచ్చియున్నారు.

వారిలో ఆంధ్రులు యిద్దరుమాత్రమే యున్నారు. హిందూస్థానీలో బోధన చేయబడుచేతను, ఆంధ్రులలో చాలమందికి హిందీ రాకపోవుటచేతను, ఆంధ్రులు చాలమంది విద్యాలయములోనికి చేరుట దుర్లభమయ్యెడి. అందుచేత, పరిశ్రమలు నేర్చుకొనవలయు నని కుతూహలమున్న ఆంధ్ర యువకులు, హిందీ నేర్చుకొనిన, వచ్చేసంవత్సరము చేరుటకు వీలుగలదు. యీసంవత్సరము కాగితము పరిశ్రమలో చాలమంది విద్యార్థులు చేరినారు.

ప్రొఫెసరు రంగాగారి పర్యటనము

శ్రీ యన్. దొరస్వామినాయుడుగారిట్లు వ్రాయుచున్నారు:—

ఈనెల 14 తేదివరకు ప్రొఫెసరు రంగాగారు చిత్తూరు జిల్లాలో యీ దిగువ కార్యక్రమమునకు హాజరయ్యెదరు.

8-7-42 బుధవారము కుప్పంబాడూరు రాత్రికి తిరుపతి, 9 వ తేది రేణిగుంట, ఎర్పేడు, రాత్రికి శ్రీకాళహస్తి, 10 వ తేదీ వడమాలపేట, 11 వ తేది త్రిపురంతకపురం (పుష్పరపల్లి), రాత్రికి దేవలంపేట, 12 వ తేది జట్టిగుండ్లపల్లి, చిత్తూరు, రాత్రికి దిగువమాగం, 13 వ తేది వల్లివేడు, పాకాల, 14 వ తేదీ పలమనేరు.

ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రజలెల్లరు పాల్గొని, 13 తేది పాకాలకు రైతు వర్కరులెల్లరు సమావేశము కావలసినదని కోరుచున్నాము.

మద్రాసు యువజనసమావేశ తీర్మానాలు

శ్రీ టి. చంగల్వరాయన్ గారి అధ్యక్షతను సెంటు మేరీస్ హాలులో సమావేశమైన జాతీయ యువజన సమావేశ లో మహాత్మా గాంధీ బ్రిటిషు సామ్రాజ్యతత్వముపై అవలంబించిన వైఖరిని, అలహాబాద్ తీర్మానమును బరపరచుచునూ, పాకిస్తాన్‌ను, ప్రత్యేక నియోజకవర్గములను ఖండించుచు బస్ ట్రాం ధరల హెచ్చించినందుకు నిరసించుచు తీర్మానించబడెను.

ఆంధ్ర తాత్కాలిక వైస్ ఛాన్సలరు

గుంటూరు న్యాయవాది సంఘంవారి సన్మానము

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, జూలై 4:—

గుంటూరు న్యాయవాదిసంఘమువారు నిన్న సాయంకాలము తమ స్వంతభవనములో ఆంధ్రవిశ్వవిద్యాలయపు తాత్కాలిక వైస్‌ఛాన్సలరగు శ్రీయుత లక్కరాజు సుబ్బరావుగారికి తేనేటివిందొసంగి సన్మానించిరి.

న్యాయవాదిసంఘాధ్యక్షుడు శ్రీయుత వాగభూషణంగారు శ్రీయుత లక్కరాజుగారు ఆంధ్రవిశ్వవిద్యాలయమునకు చేసిన సేవనుగూర్చి ప్రశంసించుచు చెప్పిరి.

శ్రీయుత లక్కరాజు సుబ్బరావుగారు తమ్ము న్యాయవాదిసంఘపు సభ్యులు సన్మానించినందుకు వారికి తమకృతజ్ఞతా పూర్వక వందనము లర్పించుచు, ఆంధ్ర విశ్వవిద్యాలయము గుంటూరుకు వచ్చినపిమ్మట, గుంటూరు పౌరులు విశ్వవిద్యాలయపు అధికారవర్గమునకు అన్నివిధముల సహాయము మొనర్చివారనియు, విశ్వవిద్యాలయమంతరపున గుంటూరు పౌరులకు తమ అభివందనములు గుంటూరు న్యాయవాది సంఘముద్వారా తెలియజేసిరి. మరియు ఈ విశ్వవిద్యాలయములో శాస్త్రమునకు సంబంధించిన డిపార్టుమెంట్లు, దానికి తోడి నూతనపరిశోధనలను యే విశ్వవిద్యాలయములో లేనివి, యిచ్చటనున్నవనియు ఈ కొద్ది సంవత్సరములలో ఈ ఆంధ్రవిశ్వవిద్యాలయము అన్నివిశ్వవిద్యాలయములకంటె అగ్రస్థానమువహించినదని నుడివిరి. శాస్త్రపరిశోధనయందుగాని, బోధనయందుగాని, ఆరితేరిన ఉపాధ్యాయులు ఈ విశ్వవిద్యాలయమున నియమింపబడినారని నుడివిరి. "ఇంతత్వరగా ఈ విశ్వవిద్యాలయమునకు పేరుప్రతిష్ఠలు వచ్చుటకు కారకులు శ్రీయుత కట్టమంచి రామలింగారెడ్డిగారు. వారే ఈ విశ్వవిద్యాలయమును మిక్కిలి ఉన్నతదశకు తెచ్చిన మహాపురుషులు.

వారు మరల ఈ పదవి స్వీకరించి ఈ విశ్వవిద్యాలయమును మంచిదశలో నుంచి, అచంద్రార్కముగా తమపేరు ఈ విశ్వవిద్యాలయములో నిలుపుదు"రని నుడివిరి.

తాము (శ్రీ సుబ్బరావుగారు) తమ తాత్కాలిక వైస్‌ఛాన్సలరు పదవి వదలివేసి న్యాయవాదివృత్తియందు ప్రవేశించుటకై కాకినాడకు వెళ్లుచున్నానని చెప్పిరి.

వందనములతో సభ ముగిసెను.

మదరాసు రేడియో

బుధవారం, జూలై 8

కార్యక్రమ వివరాలు

(211; 41.27; 60.98 మీటర్లు.)

వార్తలు

అరవంవార్తలు. ఉద. 7-20 గం. మధ్యా. 2-0 గం. సాయం. 6-35 గం. రాత్రి. 8-25 (ప్రత్యేకం) తెలుగువార్తలు. ఉద. 7-30గం. మధ్యా. 2-5 గం. సాయం. 6-25 గం. రాత్రి. 8-20 గం. (ప్రత్యేకం) ఆంగ్లమున వార్తలు. ఉద. 8-0 గం. మధ్యా. 1-30గం. సాయం. 6-0 గం. రాత్రి. 9-20 గం. వాణిజ్య వార్తలు సాయం. 6-15 గం. స్థానికవార్తలు రాత్రి. 9-15 గం. బి. బి. సి. వార్తలు, కార్యక్రమం. రాత్రి. 9-30 గం॥ నుండి 10-0 గం. వరకు. మశేయాశంబావార్తలు సా॥ 5-45 గం. కన్నడమున వార్తలు 5-52.

ప్రసంగాలు

వర్తమాన విషయాల ప్రసంగం. ఉద. 7-40 గం. హైస్కూళ్లకై ప్రసారం. (ఇంగ్లీషు) మధ్యా. 2-10 స్త్రీలకై ప్రసారం (ఇంగ్లీషు) సాయం. 4-0 గం. మహాకావ్యాలప్రయోజనంగూర్చి తమిళప్రసంగం. రాత్రి. 7-0 గం. అమెరికను విమర్శ. రాత్రి. 8-30 గం. గ్రామీయులకై ప్రసారం. (తెలుగు) సాయం. 6-35 గం.

సంగీతం

యస్. సి. పద్మలక్ష్మి (వీణ, గాత్రం) ఉద. 8-30 గం. మధ్యా. 1-0 గం. ఇ. కుప్పా రామనుస్వామి యర్ (గాత్రం) మధ్యా. 2-30 గం. సాయం. 5-45 గం. చిట్టిలింగం పిళ్లై (నాగస్వరం) సాయం. 5-0 గం. రాత్రి. 7-15 గం; జంత్ర సమ్మేళనం. సాయం. 6-45 గం. శివలూరు యస్. మీనాక్షిసుందరంపిళ్లై (గాత్రం) రాత్రి 7-40, 9-30 గం "కవిభావాలు" (తెలుగునాటిక) రాత్రి. 8-45 గం. ఏ. బి. ఆర్. విద్వాంసుడు (క్లారియనెట్) రాత్రి. 9-0 గం.

గ్రామఫోను రికార్డులు

ఉద. 7-0 గం; 7-50 గం. 8-10 గం. మధ్యా. 1-35 గం; సాయం. 4-30 గం; 6 20 గం.

ఏలూరునుకలవరపెట్టింది మెనెంజైటీసువ్యాధికాదు

అసిస్టెంటు పబ్లిక్ హెల్త్ డైరెక్టరుగారి అభయము

పురపాలక సంఘమువారి జాగ్రత్త ప్రశంసనీయము

(స్వకీయవిలేఖరి)

ఏలూరు, జూలై 5:—

ఏలూరునందు మెనెంజైటీసు వ్యాధి వ్యాపించియున్నదను నుద్దేశముతో పురపాలక సంఘమువారు కోరినప్రకారం అసిస్టెంటు డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ హెల్తుగారైన శ్రీ రావుసాహెబు డబ్ల్యు. బి. పెరుమాళ్ గారు నిన్న ఉదయము మచటకు విచ్చేసిరి.

వారు నిన్నా, జిల్లా హెల్తాఫీసరుగారైన శ్రీ నిత్యానందం పిళ్ళెగారు, న్యూసెన్సుల్ హెల్తాఫీసర్‌గారైన శ్రీ బి. ఎస్. శాస్త్రిగారు కలసి, ఈమధ్య వ్యాధి తగిలినవారిని, వ్యాధివలన చనిపోయినవారిని, చికిత్సచేసిన డాక్టర్లను, జిల్లా మెడికల్ ఆఫీసర్‌గారైన శ్రీ టి ఎస్. హరినారాయణగారు మున్నగువారి నందరను విచారించిరి.

వారి విచారణ ఫలితముగా, ఏలూరులో ఈమధ్య 6 గురు పిల్లల మరణమునకు కారణమై, పట్టణమును, పురపాలకసంఘమును అలజడిపర్చినది మెనెంజైటీసు వ్యాధి కాదనియూ, ఆ ఆర్గురి మరణము తరువాత, యితరులు కొంతమందికి జ్వరములు వచ్చిననూ, అవి మామూలు జ్వరములవలె తగ్గిపోయినవని, గత 5 రోజులనుండి జ్వరములే లేవని, మొదట భయము కల్గించినదైనా సాధారణ జ్వరములేయనియు దెల్పిరి.

5, 6 గురు వెంటవెంటనే మరణించుటవలన, ఆవ్యాధి మెనెంజైటీసే యని మ్యునిసిపాలిటీవారు రసాయనటలో ఆశ్చర్య మేమీ లేదనియు, ఈ విషయములో మ్యునిసిపల్ ఆరోగ్యశాఖాధికారి, జిల్లా మెడికల్ ఆఫీసర్ గారు, పురపాలకసంఘమువారు సకాలములో చర్య గైకొనుట ప్రశంసనీయమనియు, ప్రస్తుతము పట్టణమం దేవ్యాధియు లేనందున ఆతురత కెట్టి అవకాశము లేదనియు సెలవిచ్చిరి.

గుంటూరులో కూలివారిసమ్మె

గుంటూరు, జూలై 5:—

గుంటూరులోనున్న కూలివారు నిన్న సాయంకాలము ఆంధ్రరునుచేరి, పార్కులో సభచేసి, ఆహారపదార్థములధరలు చాలా హెచ్చినవనియు, ఈవస్తువులు (ఈధాన్యములు) వేరుచోటకు ఎగుమతిచేయకూడదనియు, ఎక్కువ ధరలను ప్రభుత్వమువారు నిషేధింపవలెనని తీర్మానించిరి. వీరు శ్రీయుత పి. ఏ మీనన్ కలెక్టరుగారిని సందర్శించిరి.

ఈదినము కొందరు కూలివారు సమ్మెకట్టినారు. దుకాణములు చాలమట్టుకు తెరవబడలేదు. ఇక్కడనున్న ప్రభుత్వపు ఉద్యోగులు యేమిచర్య తీసుకొనెదరో తెలియదు. మెను బజారులో 2 కొట్లు (దుకాణములు) లూటీచేయబడినవి. (స్వ. వి.)

మద్రాసు కార్పొరేషను

(1-వ పేజి తరువాయి)

సంస్థలు, సిటిపనులతో పాటు యివి కూడా యుండాలి. అందు కవసరమనురాబడి కొప్పువారిపై పన్నులువిధించి వసూలుచేయాలి. మదరాసు జనసంఖ్యకన్న బొంబాయిజనసంఖ్య రెండింతలే అయినా పన్నులభారంమాత్రం ఆరింతలుందనిరి. ట్రాముబండ్లు, బసులు యిటువంటి సర్వీసులన్నీగూడ మునిసిపాలిటీవారే నిర్వహించాలనిరి.

"వివిధజాతులు ప్రజలఉత్పత్తిశక్తి, విజ్ఞానము నిర్మాణకార్యములకు వినియోగించకుండా, నిరుద్యోగం దరిద్రం నివారించుటకు వినియోగించకుండా, విజ్ఞానాభివృద్ధికి వినియోగించకుండా ఒకరినొకరు చంపుకొందికిమాత్రం వినియోగించుచున్న దుస్థితిలో యిప్పుడు ప్రపంచంవుంది. ఈ చిక్కులన్ని తొలగించుటకు సోషలిజం ఒక్కటే సాధనం. ఇంతకు మునిసిపలు సంఘం సోషలిస్టు సంస్థలే. ధనికులు, దరిద్రులను వ్యత్యాసంలేక ప్రపంచమందరికి ఒకే రీతిగా సేవచేయుచు, ప్రోగ్రెసివు పన్నుల విధానంవలన పేదవారికి ఎక్కువ సేవచేయుచుండును."

అని తెలిపి మేయరు చక్రయ్యశెట్టిగారు యితర మేయరులవలె గవర్నరులను రాజులను సన్మానించుటేగాక, అనుదినం బర్మా నుండివచ్చు రక్షణార్థులకు స్వాగతమిచ్చి, వారిసేవచేయుచున్నందుకు వారి నభినందించి, యిట ప్రజాప్రతినిధిసంస్థల ప్రాబల్యమునకు శుభసూచక మనిరి.

వి. చక్రయ్యశెట్టిగారు వందనము లర్పించుటతో సభ ముగిసెను.

మెహరాలిగారు సేడుచయం కంజీవరం పోయిరి.

లోహపుమార్కెటు

మదరాసు, జూలై 7:—

లింకులు మరియు రేకులు:—డోరియా రేకులు 24 గేజి హండ్రెడు వెయిటు కట్ట 38-0-0
26 ,, ,, బండిలు 60-0-0
షీటురేకులు:— 26 గేజి హండ్రెడ్ వెయిటు 24 గేజి రూ 48-0-0
,, 26 గేజి రూ 55-0-0
మెటల్ షీట్సుగుండ్రనివి యం. యస్.
చదరమైనవి (హండ్రెడ్ వెయిటు)
సలం. యస్. సుంద్రనివి 3/16 60-0-0
1/4 50-0-0 5/16 40-0-0
3/8 నుండి 1 36-0-0 1/2" టు 1" 36-0-0
కడ్డీలు వివిధ సైజులకు హండ్రెడ్వెయిటునకు 30-0-0 రూపాయలనుండి 40-0-0 రూపాయల వరకు.
స్క్వేడుకడ్డీలు 1/4" టు 1/2" × 1" టు 3" 70-0-0
ఆక్సిల్ కడ్డీలు 1 1/2" నుండి 2 40-0-0
(ఉక్కు రేకులు బారంవెల)
(ధరలు నూటికి ప్రకారం)
4" × 2" × 2 రేకులు బా. 1-కి 40-0-0
,, ,, ,, 45-0-0
యం. యస్. రేకులు (హండ్రెడ్ వెయిటు 3/16" టు 3/8" 50-0-0
యం. యస్. పీపాకట్లు 1/16" × 1" టు 2" 50-0-0
,, 1/8" × 1" టు 1 3/4" 45-0-0
ముళ్లతీగె 75 పౌనుల చుట్ట 1 కి 35-0-0

మదరాసు ధరలు

వేరుసెనగ

చెన్నపురి, జూలై 7:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిన్‌పప్పు ఆఫీసురకం 45-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం స్టాకులేదు
ఎక్సెల్లర్ 100-0-0 102-0-0
టెంకాయనూనె 38 పౌనులుగల
డబ్బా 1-కి 12-4-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం 140-0-0

చక్కెర

ప్యారీ యస్. యఫ్. ఓ. ఆర్.
నెల్లికుప్పం 32-2-6
మదరాసు ధర 34-2-9
"సామర్లకోట" 36-12-9
"ఉయ్యూర్" 36-12-9
"మాండియా" 36-12-9
"మోతిపూరు" 37-11-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూలై 7:— 12-30 గం.

సవరను 1-కి (టోకుధర) 38-12-0
సవరను 1-కి (చిల్లరధర) 38-14-0
మింటుబార్ గోల్డు తులి 1-కి (రెడి) 51-4-0
గోల్డుమూసా తులము 1-కి 50-14-0
సీమవెండి తులము 100-కి (రెడి) 84-8-0
వెండి ,, (వాయి) 83-8-0
వెండి తులం 1-కి 0-14-0

బొంబాయి ప్రత్తి ధరలు

బొంబాయి, జూలై 6:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు వేళకు ధరలీ క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బ్రోచ్	(జూలై-ఆగస్టు)	212-8-0
ఉమ్రా	(జూలై-ఆగస్టు)	190-8-0
బెంగాల్	(జూలై)	వెల తెలుపబడలేదు.
బ్రోచ్ అత్యల్పధికధర	(జూలై-ఆగస్టు)	217-8-0
,, అత్యల్పధర	(జూలై-ఆగస్టు)	212-8-0

దూది ధర నిలుకడతో ప్రారంభమై వ్యాపారంవల్ల కొంతవరకు పెరిగి లాభనిర్ణయం చేత మందగించి తిక్కువగా ముగిసెను.

బొంబాయి పంటలు

బొంబాయి, జూలై 6:—

అవిసెగింజలు	(సెప్టెం)	రూ 8-13-3
వేరుసెనగలు	(ఆగస్టు)	రూ 67-0-0

(అ. ప్రె.)

బంగారు వెండి ధరలు

బొంబాయి, జూలై 6:—

టంకశాలబంగారు తయారు రు 1-కి		52-4-0
మొదటి వాయిదా	(డ్యూటితో)	52-4-0
రెండవ వాయిదా	,,	
వెండి 100 తులములకు తయారు		85-0-0
మొదటి వాయిదా	(డ్యూటితో)	84-4-0
రెండవ వాయిదా	,,	
వరను	1-కి	39-4-0

ఎప్పటికప్పుడు హాజరు 1/4% వడ్డీ



త్రాగి ఆనందింపుడు
టోష్ టీ
ఇండియాలో శ్రేష్ఠమైన టీ
ఎ. టోష్ అండ్ సన్సు,
కలకత్తా అండ్ రంగూన్.



దీనిని పారద్రోల యీ విధంగాయుండుము.
సిరోలిన్ 'రోచ్'
దగ్గులను పడిసెమును నిర్మూలించును.

Here's a man's JOB.

A fine job in the Royal Indian Navy awaits you with handsome pay, excellent working conditions and good prospects.
Pay on entry :—
Seamen and Stokers . . . Rs. 40/- p.m.
Free food and clothing for all. Only educated men need apply. Here is an opportunity of a lifetime. Don't miss it.
For further particulars apply to the nearest Recruiting Office.
Join the ROYAL INDIAN NAVY
GA-103

మేమో:
నేను ఈ బిస్కట్లను వాడిచూడవలెను
యుద్ధము ముగిసిన తర్వాత నే

పిల్లలకు పెద్దలకు సర్వకాల సర్వావస్థలయందు శ్రేష్ఠమైన బిస్కట్లు.
PEEK FREAN
MADE IN ENGLAND
Glaxo
BISCUITS
ప్రస్తుతము మీకు తెలిపిన పరిస్థితులవలన ప్రఖ్యాతిగాంచిన ఈ ఇంగ్లీషు బిస్కట్లను మేము ఇండియాకు పంపుటకు వీలులేకుండ పోయినది.
ఈ ప్రకటన చిక్కు బిస్కట్లు.....
ఇండియాకు తిరిగివచ్చునని మీకు జ్ఞాపకము చేయుటకే.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras